# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 366 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.11.05.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## రేపు 43.5 డిగ్రీల ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 10**

అమరావతి : రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 11న 41 డిగ్రీల నుంచి 43.5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఈ మేరకు ఆ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆదివారం తీవ్ర వడగాడ్పులు వీచే మండలాల్లో అల్లూరి సీతారామరాజు 11, అనకాపల్లిలో 8 మండలాలు ఉన్నాయి. వడగాడ్పులు వీచే మండలాల్లో అల్లూరి సీతారామరాజు 8, అనకాపల్లి 16, అనంతపురం 4, అన్నమయ్య 1, చిత్తూరు జిల్లా కుప్పం మండలాలు ఉన్నాయి. శనివారం తిరుపతి జిల్లా రేణిగుంటలో 41.7 డిగ్రీలు, విజయనగరంలో 41.1, తూర్పుగోదావరి జిల్లా మురమండలో 41, అన్నమయ్య జిల్లా కంబాలకుంటలో 40.8, వైఎస్ఆర్ జిల్లా మద్దూరు, ప్రకాశం జిల్లా మేకలవారిపల్లిలో 40.7 డిగ్రీల చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపారు.

## పాక్ కాల్పుల్లో మరో జవాన్ వీరమరణం..



**ఢిల్లీ :మే,10 నివాస్ న్యూస్ ప్రతినిధి**

జమ్మూకాశ్మీర్‌లో పాక్ కాల్పుల్లో వీరమరణం పొందిన జవాన్ సచిన్ యాదవ్‌రావు వనాంజే (29) సచిన్ యాదవ్‌రావు వనాంజే స్వస్థలం మహారాష్ట్ర – తెలంగాణ బార్డర్‌లోని నాందేడ్ జిల్లా తమ్లూర్ గ్రామం ఈరోజు స్వస్థలానికి చేరుకోనున్న సచిన్ యాదవ్‌రావు వనాంజే పార్థివదేహం

## వీర మరణం పొందిన జవాన్ మురళీ నాయక్ కుటుంబానికి అండగా ఉంటామన్న సీఎం చంద్రబాబు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 10**

సరిహద్దుల్లో వీరమరణం పొందిన జవాన్ మురళీ నాయక్‌కు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళులు అర్పించారు. మురళీ నాయక్ స్వస్థలం శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితండా. అనంతపురం పర్యటనలో ఉన్న చంద్రబాబు నాయుడు మురళీ నాయక్ వీరమరణం వార్త విని స్పందించారు. మురళీ నాయక్ తల్లిదండ్రులను ఫోన్‌లో పరామర్శించిన చంద్రబాబు.. వారికి ధైర్యం చెప్పారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మురళీ నాయక్ చనిపోవటం బాధాకరమన్న చంద్రబాబు .. ఆయన దేశం కోసం చనిపోయారని అన్నారు. ఆయన త్యాగం వృథా కాదన్నారు

## భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తత సైన్యం కోసం సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం.

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 10**

జాతీయ రక్షణ నిధికి నెల వేతనం విరాళంగా ఇవ్వాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రతిపాదన భారత సైన్యానికి మద్దతుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడి కాంగ్రెస్ సభ్యుల విరాళంపై చర్చించి ప్రకటించనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇతర పార్టీల ప్రజాప్రతినిధులు కూడా సహకరించాలని సీఎం రేవంత్ విజ్ఞప్తి భారత్, పాకిస్థాన్ సరిహద్దుల వెంబడి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక కీలక నిర్ణయాన్ని ప్రతిపాదించారు. దేశ రక్షణలో నిమగ్నమైన భారత సైన్యానికి సంఘీభావం తెలిపే దిశగా ఆయన ఈ చొరవ తీసుకున్నారు. పాకిస్థాన్ దుందుడుకు చర్యలను ధైర్యంగా ఎదుర్కొంటున్న భారత సైనిక దళాలకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో, రాష్ట్రంలోని శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు తమ ఒక నెల వేతనాన్ని జాతీయ రక్షణ నిధి (నేషనల్ డిఫెన్స్ ఫండ్)కి విరాళంగా అందించాలని ఆయన సూచించారు. ఈ ప్రతిపాదనపై కాంగ్రెస్




పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చర్చలు జరిపి, ఆ పార్టీ తరఫున విరాళంపై అధికారిక ప్రకటన చేయనున్నారు. అంతేకాకుండా, ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా స్పందించాలని, ఇతర రాజకీయ పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఆపరేషన్ దోస్తు కు ద్రోహం!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే10**

టర్కీ దేశం ఇప్పుడు డబుల్ గేమ్ ఆడుతుంది. చేసిన సాయానికి విశ్వాసం, కృతజ్ఞత, చూపించకుండా భారత్ పై విషం కక్కుతుంది. 2023లో ఆ దేశంలో భారీ భూకంపం వచ్చినప్పుడు సాయం ప్రకటించిన తొలి దేశం మనదే. ఆపరేషన్ దోస్త్' పేరిట భారీగా మానవతా సాయాన్ని అందజేసింది. బాధితులకు ఆహారం, మెడిసిన్ సరఫరా చేయడానికి ప్రత్యేకంగా కిసాన్ డ్రోన్లను మోడీ సర్కార్ పంపింది. అప్పుడు మనం మానవత్వాన్ని చూ పిస్తే.. ఇప్పుడు భారత్‌పై దాడికి పాకిస్థాన్‌కు డ్రోన్లను పంపిస్తుంది టర్కీ. అయితే, శుక్రవారం రాత్రి నాడు పాకిస్తాన్ భారీ స్థాయిలో భారత్‌పై డ్రోన్లతో దాడులు చేసింది. దాదాపు 300– 400 డ్రోన్లను ప్రయో గించగా.. వాటిని ఇండియ న్ ఆర్మీ కూల్చి వేసింది. కాగా, ఆ శకలాలను ఫోరెన్సిక్ నిపుణులు పరీక్షించగా.. అవన్నీ టర్కీకి చెందిన అసిస్ గార్డ్ సోనగర్' డ్రోన్లుగా తేలింది. ఇక, టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్‌కు మొదటి నుంచి భారత్ పై విపరీతమైన ద్వేషం ఉంది. ఆ విష యాన్ని అనేక సందర్భాల్లో అతడు బహిరంగంగా తెలియజేశాడు. పహల్గాం దాడి జరిగిన తర్వాత ప్రపంచ దేశాలు ఉగ్రవాదుల చర్యలను ఖండిస్తుంటే.. టర్కీ అధినేత మాత్రం పాక్ ప్రధానితో కలిశారు. ఆ దేశానికి మద్దతు పలికారు. ఇక, పహల్గాం ఉగ్రదాడి జరగగానే పాకిస్తాన్‌పై భారత్ దాడి చేస్తుందని ముందుగానే ఊహించిన టర్కీ.. ఆరు సైనిక విమానా ల్లో పాక్‌కు ఆయుధాలను పంపించింది ఎర్డోగాన్ సర్కార్. టర్కీ సీ–130ఈ హెర్క్యూలస్ విమానం




గత నెల 28వ తేదీన ఇస్లామాబాద్ లో దిగిన విషయాన్ని అంతర్జాతీయ గగనతల నిఘా సంస్థలు తెలిపాయి. అయితే, ఇంధనం నింపు కోవడానికి తమ యుద్ధ విమానం దిగిందని అబద్ధపు మాటలు చెప్పింది టర్కీ. తర్వాత ఓ యుద్ధ నౌకను కూడా కరాచీ నౌకాశ్రయానికి పంపింది. ఇప్పుడు ఆ ఆయుధాలనే భారత్‌పై దాయాది దేశం ప్రయోగిస్తోంది. పహల్గామ్ దాడి తర్వాత టర్కీ, అజర్ బైజాన్ మాత్ర మే పాక్‌కు మద్దతిస్తూ వెల్లడించాయి. అయితే, తాజాగా, పహల్గామ్ ఉగ్రదాడిలో చనిపోయిన మృతులకు టర్కీ సంతాపం ప్రకటించింది. దీంతో టర్కీ అధినేత డబుల్ గేమ్ పై భారత్ ఇంకా స్పందించలేదు.

## భారత ఆర్మీ అత్యవసర ప్రెస్ మీట్!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 10**

భారత ఆర్మీ వర్గాలు ఈరోజు ఉదయం ప్రెస్ మీట్ నిర్వహించినట్లు తెలుస్తోంది. శుక్రవారం చీకటి పడ్డాక కాశ్మీర్ లోని ఎల్‌ఓసీ వెంబడి 26 ప్రాంతాల్లో పాకిస్తాన్ భారీగా డ్రోన్ దాడులకు పాల్పడింది. ఈ దాడులను భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. పాకిస్తాన్ లో ముఖ్యమైన మూడు ఎయి ర్ బేస్ ల మీద బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడింది. ఈనేపథ్యంలో మరికొద్దిసేపట్లో ప్రెస్ మీట్ నిర్వహించనున్నట్లు సమాచారం. గత మూడు రోజులుగా రక్షణశాఖ ప్రెస్ మీట్ నిర్వహిస్తుంది. ఈ రోజు తెల్లవారుజామునే భారత ఆర్మీ మీడియా సమావేశం ఉండటం




పట్ల సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. దీనిపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.




## భారత్ పాక్ యుద్ధ విరమణ అధికారికంగా ప్రకటించిన ఇరుదేశాలు?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 10**

భారత్– పాకిస్తాన్ లు కాల్పుల విరమణకు అంగీకరించాయని ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈరోజు మధ్యాహ్నం భారత్–పాకిస్తాన్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించినట్లు ట్రంప్ ప్రకటించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా.. సంచలన పోస్ట్ చేశారు. కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయని ట్రంప్ పేర్కొన్నారు. భారత్, పాక్ దేశాలకు మధ్యవర్తి త్వం వహించామని సుదీర్ఘ చర్చల తర్వాత తక్షణ కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించా యని ట్రంప్ పేర్కొన్నారు. యుద్ధ విరమణకు భారత్, పాక్ అంగీకరించినందుకు సంతోషంగా ఉందన్నారు ట్రంప్. రెండు దేశాలు అంగీకరించాయన్న విషయాన్ని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రి అధికారికంగా పేర్కొన్నారు. ఈరోజు సాయంత్రం ఐదు గంటల నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు.



## కల్వకుంట్ల కవితమ్మను మర్యాదపూర్వంగా కలిసిన తెలంగాణ ఉద్యమకారుడు రామలింగం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ0.భారత జాగృతి అధ్యక్షురాలు.కల్వకుంట్ల కవితమ్మ ని రామలింగం తెలంగాణ ఉద్యమకారుడు శనివారం హైదరాబాదులో వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అయితే నారాయణపేట జిల్లాలో భారత జాగృతి మీ బలోపేతం చేసేందుకు తొందరలోనే నారాయణపేట జిల్లాకు వస్తానని తెలిపారు అయితే కేసీఆర్ సారధిలో నారాయణపేట జిల్లాలోని మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఎస్ రాజేందర్ రెడ్డి పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహిస్తానని అన్నారు ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంబడే సముచితంగా ఇస్తామని అన్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన భారతీయ జనతా పార్టీ నాయకులు.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ0.మాగనూర్ మండలం గురురావు లింగంపల్లి నర్సింగ్ విద్యార్థి మొన్న జరిగిన యాక్సిడెంట్లో చనిపోవడం జరిగింది విషయం తెలుసుకున్న మక్తల్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండయ్య మరియు బిజెపి బీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరోల్ల రవికుమార్ కలిసి వారి కుటుంబానికి 10000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.. వారి కుటుంబానికి ఎల్లవేళలా తోడు ఉంటాము అని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మండల నాయకులు బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## ఛార్‌ధామ్ యాత్ర నిలిపివేత



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే10**

తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు యాత్ర నిలిపివేస్తూ ఆదేశాలు. బద్రినాత్, కేదార్‌నాథ్, గంగోత్రి, యమునోత్రిలో భారీ బందోబస్తు. హెలికాప్టర్ సేవలను నిలిపివేస్తూ కేంద్రం ఆదేశాలు

## బెంగుళూరు విమానాశ్రయం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 10**

ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ యుద్ధంలో పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం కల్లితాండ గ్రామానికి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ వీర మరణం పొందారు. మురళి నాయక్ పార్థివ దేహాన్ని బెంగళూరు ఎయిర్ పోర్ట్ నందు సైనిక అధికారులు నుంచి సైనిక వందనం స్వీకరించిన అనంతరం అధికార లాంచనాలతో పార్థివ దేహాన్ని సైనిక అధికారులతో కలసి తీసుకువస్తున్న లిరాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌలి శాఖ మంత్రివర్యులు సవితమ్మ

## మురళీ నాయక్ భౌతికకాయాన్ని సందర్శించిన డిప్యూటీ సీఎం, మంత్రులు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

గోరంట్ల: పాక్ కాల్పుల్లో వీర మరణం పొందిన మురళీ నాయక్ భౌతికకాయానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, సవితమ్మ, అనిత, అనగాని సత్యప్రసాద్, ఎంపీ పార్థసారథి నివాళులర్పించారు. మిలిటరీ శర్మనీ అనంతరం అంతిమయాత్ర ప్రారంభమవుతుంది. శనివారం రాత్రి ఆయన స్వగ్రామమైన శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితండాకు మురళీ నాయక్ భౌతికకాయం చేరుకుంది. అంతకుముందు బెంగళూరు విమానాశ్రయంలో సైనిక గౌరవ వందనం అనంతరం భౌతికకాయాన్ని మంత్రి సవితమ్మ, అధికారులకు అందజేశారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో కల్లితండాకు తరలించారు. కుటుంబసభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. భౌతికకాయాన్ని చూసేందుకు సమీప గ్రామాల ప్రజలు, స్నేహితులు, సన్నిహితులు భారీగా తరలివచ్చారు. తమతో ఉన్న అనుబంధాన్ని సన్నిహితులు గుర్తు చేసుకున్నారు.

## పాకిస్తాన్ దాడిలో జమ్మూ కాశ్మీర్ డిప్యూటీ కమిషనర్ మృతి



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 10**

భారత్- పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు పెరుగు తున్నాయి. రాజౌరి పట్ట ణాన్ని టార్గెట్ గా చేసుకుని పాక్ శుక్రవారం రాత్రి జరిపిన కాల్పుల్లో భారత అధికారి ఒకరు మృతి చెందారు. అయితే, ఈరోజు రాజౌరి పట్టణాన్ని లక్ష్యంగా చేసుకుని పాక్ కాల్పులు జరపడంతో.. రాజౌరి అడిషనల్ డిప్యూటీ కమిషనర్ రాజ్ కుమార్ అధికారి నివాసం పూర్తిగా ధ్వంసమైంది. ఈ దాడుల్లో ఆయన మరణించారు. అయితే, రాజౌరి అడిషనల్ డిప్యూటీ కమిషనర్ రాజ్ కుమార్ మృతిపై జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమ ర్ అబ్దుల్లా స్పందించారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. జమ్మూ అడ్మినిస్ట్రేషన్ సర్వీసెస్ అధికారి మృతి చెందడం దారుణం అన్నారు. అంకిత భావంతో పని చేసే ఓ మంచి అధికా రిని కోల్పోయాం అన్నారు. నిన్న నిర్వహించిన వర్చు వల్ సమావేశానికి హాజర య్యారని సీఎం గుర్తు చేశారు.ఇక, జమ్మూలో పౌర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని పాకిస్తాన్ సైన్యం కవ్వింపు చర్యలకు దిగింది. అలాగే, సరిహద్దు రాష్ట్రాల్లో పాకిస్తాన్ వరుస కాల్పులకు పాల్పడింది. పాక్ డ్రోన్లను ప్రయోగిస్తున్న ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను భారత దళాలు ధ్వంసం చేశాయి. వీటిని ట్యూబ్- లాంచ్డ్ డ్రోన్‌లను ప్రయోగించడానికి ఉపయోగిస్తున్నారు అని రక్షణ శాఖ తెలిపింది.

## భవిష్యత్తులో జరిగే ఏ ఉగ్ర చర్యనైనా యుద్ధంగా పరిగణిస్తాం భారత్



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 10**

భవిష్యత్తులో భారత్ పై జరిగే ఏ ఉగ్ర చర్యనైనా దేశంపై యుద్ధంగా పరిగణిస్తామని.. దానికి తగువిధంగా స్పందించాలని నిర్ణయించినట్లు తెలిపిన ప్రభుత్వ వర్గాలు.

## తప్పిన పెను ప్రమాదం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ప్రకాశం: 35 మంది కూలీలకు పెను ప్రమాదం తప్పింది. ఒకే ట్రక్ ఆటో వారు పయనిస్తుండగా అదుపు తప్పి బోల్తా పడింది. ప్రకాశం జిల్లా పొన్నలూరు మండల ఆఫీసుకు దగ్గరలో ఈరోజు ఉదయం కందుకూరు నుంచి పొన్నలూరు వైపు 35 మంది కూలీలను ఎక్కించుకొని రెడ్డిపాలెం వైపు వెళుతున్న క్రమంలో ట్రక్ ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. చిన్న చిన్న గాయాలతో బయటపడ్డారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. ట్రక్ ఆటోలో 35 మందిని ఎక్కించుకొని ప్రయాణం చేయడమే ప్రమాదానికి కారణం అని చెబుతున్నారు.

## ఎన్ సి సి శిబిరం లో డఫోడిల్స్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**శిక్షణలో అద్భుతంగా రాణించినా 33 విద్యార్థులు**

**విద్యార్థులకు అభినందించిన పాఠశాల కరస్పాండెంట్**

**క్రమశిక్షణకు మారుపేరు ఎన్ సీ సీ**

**డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్**

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

క్రమశిక్షణకు మారుపేరు ఎన్ సీ సీ అని డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ అన్నారు. వరంగల్ గ్రీన్ వుడ్ హై స్కూల్ హసన్ పర్తి లో మే 1 నుంచి 10 వరకు ఏర్పాటు చేసిన 10తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏ టి సి- 1 ఎన్సీసీ శిక్షణా శిబిరంలో జేడీ - 19, జే డబ్ల్యూ - 14 మొత్తం 33 మంది విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడమే కాక, శిక్షణలోనూ అద్భుతంగా రాణించారు.ఈ క్యాంప్‌లో విద్యార్థిని బీ. వర్షిత రెండు విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి ఉత్తమ డ్రిల్ మరియు ఉత్తమ ప్రదర్శకురాలి అవార్డులను పొంది డఫోడిల్స్ పాఠశాల ప్రతిభను చాటి చెప్పారు ఈ సందర్భంగా శనివారం నర్సంపేట లోని డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరెందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అభినందనలు తెలిపి విద్యార్థులకు ప్రోత్సహించి అభినందన కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి కరస్పాండెంట్ చింతల నరెందర్ మాట్లాడుతూ...నేడు విద్యార్థులు పుస్తకాలకే పరిమితమవకుండా సమాజంలో బాధ్యతాయుతంగా, నాయకత్వంతో కూడిన పౌరులుగా ఎదగాల్సిన అవసరం ఉంది. ఈ దిశగా ఎన్ సి సి



ఒక అద్భుతమైన వేదికగా నిలుస్తోంది. కేవలం విద్యకే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి ఎన్సీసీ బలమైన ఆధారంగా నిలుస్తోంది.ఎన్సీసీ ద్వారా విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన, దేశభక్తి,నాయకత్వ లక్షణాలు సామాజిక సేవా భావన,శారీరక దారుఢ్యం పెంపొందించుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల,ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ జమున హుస్సేన్ నాయక్ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు బంజారా నాయకులు......





హనుమకొండ జిల్లా మే 10 నివాస్ న్యూస్ ప్రతినిధి:-మహబూబాబాద్ జిల్లా గూడూరు ప్రాంతం గిరిజన బంజారా ముద్దుబిడ్డ అంచలు వంచలుగా ఎదిగి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులుగా సేవలందిస్తున్న జటోత్ జమున హుస్సేన్ నాయక్ దంపతులకు వివాహ వార్షికోత్సవం శుభాకాంక్షలు తెలిపిన ముఖ్య నాయకులు మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ రెండోవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్ తెలంగాణ గిరిజన సంఘాల ఐక్యవేదిక సమన్వయకర్త జాటోత్ కిషన్ నాయక్ మాజీ జెడ్పిటిసి గుగులోతు వీరమ్మ గోపి సింగ్ నాయక్ మాజీ జెడ్పిటిసి సత్యవతి బిక్షపతి నాయక్ పోరిక అర్పిత నాయక్ రమాదేవి నరేష్ నాయక్ జవహర్ లాల్ నాయక్ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు లావుడియా రాజు నాయక్ బిజెపి సీనియర్ నాయకుడు రాజు నాయక్ నాను నాయక్ జర్నలిస్ట్ బాలాజీ నాయక్ ప్రొఫెసర్ రమేష్ నాయక్ భూక్య శ్రవణ్ కుమార్ జర్నలిస్ట్ రామ్ లాల్ నాయక్ ధరావత్ రామచంద్రనాయక్ తేజావత్ జోహార్ లాల్ నాయక్ లకావత్ రవీందర్ నాయక్ జాటోత్ వసంత్ నాయక్ రమేష్ నాయక్ సాంబయ్య నాయక్ అజ్మీర శ్రీరామ్ నాయక్ అజ్మీర పెద్దన కుమార్ వాంకుడోత్ వీరన్న నాయక్ కిషోర్ నాయక్ ఆమ్రు నాయక్ హేమా నాయక్ సజ్జన్ నాయక్ రవి నాయక్ రమేష్ నాయక్ లావుడియా గోవర్ధన్ పులి రాజు భూక్య మోహన్ నాయక్ కరంతోట్ తిరుపతి నాయక్ లకావత్ సుమన్ నాయక్ రాజు నాయక్ సునీల్ నాయక్ లోక నాయక్ వినోద్ అజ్మీర వెంకట్ భాస్కర్ సిద్దు హుస్సేన్ నాయక్ ఫణి కుమార్ సునీత బిక్షపతి నాయక్ దాసు నాయక్ సునీల్ నాయక్ గణపతి జైపాల్ గోపాల్ మొదలైన వారు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ జమున హుస్సేన్ నాయక్ దంపతులను పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మరియు జన్మదిన శుభాకాంక్షలు కూడా తెలపడం జరిగింది

## నేడు అంతర్జాతీయ మాతృ దినోత్సవం.అమ్మకు వందనం వెలకట్టలేనిది తల్లి ప్రేమ.బిజీ లైఫ్ లో దూరమవుతున్న బంధాలు....

**నివాస్ న్యూస్ ఛానల్ చైర్మన్ ప్రకాష్ జాదవ్**

ఖమ్మం జిల్లా మే, 10 నివాస్ న్యూస్ ప్రతినిధి:- అమ్మ మొదటి గురువని,ప్రపంచాన్ని పరిచయం చేసి మంచి చెడులు చెప్పే తల్లి విలువ వెలకట్టలేనిదని అలాంటి అమ్మను గుర్తించేరోజు మే రెండవ ఆదివారం అని తెలుగు ఉపన్యాసకులు,సామాజికవేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ శనివారం ఒక ఒక ప్రకటనలో పేర్కొన్నారు.నేటి అంతర్జాతీయ మాతృ దినోత్సవ0 గురించి మాట్లాడుతూ తల్లి ప్రేమకు ఎలాంటి కల్మషం ఉండదని ఆ ప్రేమను వెలకట్టలేమని ఏమీ ఆశించకుండ ప్రేమను పంచేది అమ్మ అని,సృష్టిలో అమ్మను మించిన దైవం లేదన్నారు. ఎంత కష్టమైనా పిల్లల భవిష్యత్తు కోసం జీవితాన్ని మాతృమూర్తి అంకితం చేస్తుందని అలాంటి తల్లి ప్రత్యేకతను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అమ్మ పిల్లల సుఖ సంతోషాలను కోరుకుంటుందని అమ్మ కష్టాన్ని అందులోనే మర్చిపోతుందని ఆమె కండ్లల్లో చూసే ప్రయత్నం కావాల్సింది చేసేవారు కరువైపోతున్నారని,అమ్మ రుణం తీర్చుకోలేనిదని,నవ మాసాలు మోసి పెంచి పెద్ద చేసేది అమ్మే అన్నారు.ఎన్ని కష్టాలు ఎదురైనా ఓర్పుతో, సహనంతో భరిస్తూ కన్నవారి కోస0 పరితపిస్తుందన్నారు.తల్లి హృదయం బుడిబుడి నడకల నుండి బిడ్డ ఎదిగే వరకు ప్రతి అడుగులో తల్లి పడే కష్టం అంతో ఇ0తో కాదు.పిల్లల ఎదుగుదలకు అభివృద్ధికి కష్టపడుతున్న తల్లికి ఎంత చేసినా తక్కువే అన్నారు.కడ శ్వాస వరకు పిల్లల ఎదుగుదలకే పరితపిస్తుందని ఇంత చేస్తున్న తల్లికి ఇచ్చే గౌరవం తక్కువే అని పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులను మరిచేవారు నేటి సమాజంలో చాలా మంది ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తల్లిదండ్రుల రుణం వెలకట లేనిదని కనీసం వృద్ధాప్యంలోనైనా వారిని కష్టపెట్టకుండా మనసు నొప్పించకుండా ఉంటే చాలు అన్నారు.నిరంతరం పిల్లల సుఖసంతోషాలను తల్లి కోరుకుంటుందని లోకం మారిపోయిన




అమ్మ మారదని,అమ్మకోసం సంతానం కండ్లలో కాసింత నీళు ఉంటే చాలని పేర్కొన్నారు.నేటి హైటెక్ మోజులో విడివిడి కాపురాలు వెలగబెడుతున్న సంతానం ఈ హైటెక్ మోజులో పడిపోయి ఒంటరి చేస్తున్నారని అమ్మను వంతుల వారీగా వారి ఆలనా పాలనా చూస్తున్నారని,విదేశాలలో ఉంటున్న వారు ఉద్యోగాలు చేస్తున్న దంపతులు అయితే అమ్మను కేవలం తమ పిల్లల కేర్ టేకర్ గా ఇంటి వాచ్ మెన్ గా అమ్మ సేవలను వినియోగించుకుంటున్నారన్నారు.పూటకు ముద్ద అన్నం సైతం కలిసి తల్లితో భోజనం చేసే సమయం ఇవ్వడం లేదని అమ్మ పట్ల గౌరవం,ఆప్యాయత,ప్రేమ, మానవత్వం లేకుండా వ్యవహరించే సంతానం సంఖ్య రోజు రోజుకి పెరుగుతోందని పిల్లలు తమను పట్టించుకోవడం లేదని చెప్పుకునే పరిస్థితి కల్పిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మాతృ దినోత్సవం రోజైనా తల్లులు ఏం కోరుకుంటారో వారికి ఏం కావాలో గమనించే దిశగా పయనిద్దాం అని ప్రకాష్ జాదవ్ కోరారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెం వేదికగా మంత్రి పై లంబడోళ్ల లడాయి: మోతిలాల్ నాయక్

## లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలి



నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ యాడ్ కేంద్రంలో శనివారం సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ విలేకర్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో సేవాలాల్ బంజారా సంఘం సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ బంజారా సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు కొర్ర మోతిలాల్ హాజరై మాట్లాడారు. ఏవేవో హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 17 నెలల కాలం గడుస్తున్న లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. రెడ్డి రాజ్యంలో లంబాడీలకు సముచిత స్థానం ఇవ్వడం లేదని మండిపడ్డారు. కొత్తగూడెం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని లంబాడి సామాజిక వర్గానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం వేదికగా రెడ్డి రాజ్యంపై లంబడోళ్ళ లడాయి షురూ చేస్తామని చెప్పారు. ఏజెన్సీ జిల్లాలో ఏజెన్సీ చట్టాలపై సామాన్య గిరిజనుడు ప్రశ్నిస్తే అక్రమ కేసుల్లో ఇరికించి జైళ్ళకు పంపిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి చర్యలను తిప్పి కొడతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర,జిల్లా, వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఏజెన్సీ ప్రజలకు ఆశాదీపంగా వెలుగుతున్న ఫ్రెండ్లీ పోలీస్..! ఎస్సై తాజావుద్దీన్ కి ముంజల బిక్షపతి గౌడ్ ఘన సన్మానం..!




ములుగు జిల్లా ప్రత్యేక ప్రతినిధి నివాస్ న్యూస్ మే 10:

ములుగు జిల్లా ఏటూర్ నాగారంలో ఎస్సైగా ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం సేవలందిస్తున్న శ్రీ తాజావుద్దీన్ గారి పుట్టినరోజు సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించిన ఘట్టం పలువురికి నచ్చువచ్చే ఘటనగా నిలిచింది. ఈ సందర్భంగా ములుగు జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ గారు ప్రత్యేకంగా హాజరై ఎస్సై గారిని శాలువాతో సన్మానించారు. పూలమాల వేసి, బహుమతి అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ం! "ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను నిష్కలుషంగా అర్థం చేసుకొని, వారికి అండగా నిలుస్తున్న తాజావుద్దీన్ గారు నిజమైన ఫ్రెండ్లీ పోలీస్. ప్రజలతో మమకారంగా, సమస్యలపై స్పందిస్తూ విశ్వాసం గెలుచుకున్నారు. ప్రజలకు నేనున్నానని చెప్పే పోలీస్ అరుదుగా కనిపిస్తారు. అలాంటి వ్యక్తికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఇలాగే ప్రజాసేవలో అంకిత భావంతో నిండు నూరేళ్లు సేవలందించాలని కోరుకుంటున్నాను" అని ఆయన చెప్పారు. ఈ వేడుకలో మహిళా సంఘ నాయకురాలు దొనికెల్ల లత, బత్తుల లక్ష్మి పాల్గొని ఎస్సై గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం హృద్యంగా సాగింది.

# పెళ్లయిన మూడు రోజులకే ఆర్మీ పిలుపుజవాన్ భార్య ఏమందంటే?



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 10

భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా. వివాహ సెలవులకు ఇంటికొచ్చిన జవాన్కు ఎమర్జెన్సీ కాల్ వచ్చింది. దీంతో పెళ్లయిన 3 రోజులకే భార్యను వదిలి బార్డర్కు వెళ్లిపోయారు. మహారాష్ట్రకు చెందిన మనోజ్ పాటిల్ వివాహం ఈనెల 5న జరిగింది. ఆయనకు ఎమర్జెన్సీ కాల్ రావడంతో అంతా భయాందోళనకు గురయ్యారు. మనోజ్ భార్య యామిని మాత్రం 'నా సిందూరాన్ని దేశ రక్షణ కోసం బార్డర్కు పంపుతున్నా' అంటూ ఆయన్ను పంపించింది

# నేటి నుంచి హైదరాబాద్ లో కఠిన ఆంక్షలు:సీపీ సీవీ ఆనంద్



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 10

హైదరాబాద్ నగరంలో బాణాసంచా కాల్చడంపై పోలీసులు నిషేధం విధించారు. పెళ్లిళ్లు, పండుగలు, షాపుల ప్రారంభోత్సవాలు వంటి ఏ సందర్భంలోనైనా సరే బాణాసంచా కాల్చడం పై నిషేధం ఉంటుందని తెలిపారు. బాణాసంచా అమ్మేవారికి కూడా హెచ్చరికలు జారీ చేశారు. బాణాసంచా కాల్చి తే జైలుకు పంపుతామని పోలీసులు స్పష్టం చేశారు. ఈ నిషేధానికి ప్రధాన కారణం దేశంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులే. హైదరా బాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం.దేశంలో యుద్ధ వాతా వరణం నెలకొనడం, నగరంలో భద్రతా చర్యలు కొనసాగుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. బాణాసంచా శబ్దాలు పేలుళ్లుగా అన్వయించు కునే ప్రమాదం ఉండటంతో ప్రజల్లో భయాందోళనలు నెలకొనే అవకాశం ఉంది. ఇది శాంతి భద్రతలకు విఘాతం కలిగించవచ్చు. అంతేకాకుండా, బాణాసం చా శబ్దాలు భద్రతా దళాలపై అనవసరమైన ఒత్తిడిని కలిగిస్తాయి. దేశ వ్యాప్తంగా కొనసాగుతున్న ఉగ్రవాద కార్యకలాపాల నేపథ్యంలో, బాణాసంచా కాల్చడం వల్ల ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే స్పందించడం కష్టమవుతుందన్నారు. మరోవైపు నగరవ్యాప్తంగా పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో భారీగా పోలీసు బలగాలు మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. సిపి సీవీ ఆనంద్,భద్రతను ఎప్పటి కప్పుడు పర్యవే క్షిస్తున్నారు. బందోబస్తు పై పోలీసులకు సూచనలు ఇస్తున్నారు. ప్రజలు ఎలాంటి బయభ్రాంతులకు గురి కావద్దని ప్రజలకు ఆయన భరోసా కనిపిస్తు న్నారు. అలాగే నగరంలో అనుమానాస్పద వ్యక్తులపై కూడా పోలీసులు ఫోకస్ పెట్టారు. ఈ ఆదేశాలను ఉల్లంఘిం చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ నిషేధా జ్ఞలు తదుపరి ఆదేశాల వరకు కొనసాగుతాయని తెలిపారు.

# ప్రముఖ సినీ మేకప్ ఆర్టిస్ట్ విక్రమ్ గైక్వాడ్ మృతి?



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 10

జాతీయ అవార్డు గ్రహీత ప్రముఖ సినీ మేకప్ ఆర్టిస్ట్ విక్రమ్ గైక్వాడ్, ఈరోజు కన్ను మూశారు. మొదట మరాఠీ సినిమాల్లో పనిచేసిన ఆయన తర్వాత పలు హిందీ చిత్రాలలో నటించారు. 2013లో ఓ బెంగాలీ చిత్రానికి అయన ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్ గా జాతీయ అవార్డు అందుకున్నారు. విక్రమ్ గైక్వాడ్, మరణ వార్త తెలుసుకున్న మహా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే, నివాళుల ర్పించారు ఆయన మరణం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. సినిమా రంగానికి ఆయన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. విక్రం గైక్వాడ్, మరణం పట్ల చిత్ర పరిశ్రమలోని ప్రముఖులు నివాళులర్పిం చారు. ఈరోజు సాయంత్రం 4:30 నిమిషాలకు ముంబైలోని దాదర్, శివాజీ పార్కు స్మశాన వాటికలో ఆయన అంత్రక్రియలు జరగనున్నాయి.. ఆయన మరణానికి గల కారణాలు తెలియ రాలేదు.

# శంషాబాద్ విమానాశ్రయం పరిధిలో డ్రోన్ల వినియోగంపై నిషేధం



GOVERNMENT OF TELANGANA
POLICE DEPARTMENT

Office of the
Commissioner of Police,
Cyberabad.

Dated:10.05.2025

NOTIFICATION

With a view to prevent danger or injury to persons and to ensure safety and security of all concerned, I, Avinash Mohanty, IPS., Commissioner of Police, Cyberabad vide powers conferred upon me U/s 163 BNSS, do hereby order that **no flying activities of Remotely Controlled Drones of any capacity or Para-Gliders or Remotely Controlled Micro-Light Aircrafts, will be allowed over the area of (10) kilometers radius from Rajiv Gandhi International Airport (RGIA), at Shamshabad of Cyberabad Police Commissionerate in view of prevailing security measures.**

**Any person contravening this order shall be punishable under relevant sections of law.**

This Order shall remain in force **from 10.05.2025 to 09.06.2025**.

As the notice cannot be served individually to all concerned, the order is hereby passed ex-parte. It shall be published for the information of public, through press and by affixing copies on the Notice Boards of the Police Stations, Divisional ACsP, Zonal DCsP Offices.

(Avinash Mohanty, IPS.,)
Commissioner of Police,
Cyberabad.

హైదరాబాద్ నివాస్ న్యూస్ 10 మే

జూన్ 9 వరకు నిషేధం విమానాశ్రయానికి 10 కి.మీ. పరిధిలో డ్రోన్లపై నిషేధం విధించినట్లు వెల్లడించిన సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపిన సీపీ.

# నేడు అంతర్జాతీయ మాతృ దినోత్సవం.అమ్మకు వందనం వెలకట్టలేనిది తల్లి ప్రేమ.బిజీ లైఫ్ లో దూరమవుతున్న బంధాలు

## సామాజికవేత్త బిజ్వార్ మహేష్ గౌడ్.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం బిజ్వార్ గ్రామం. అమ్మ మొదటి గురువని,ప్రపంచాన్ని పరిచయం చేసి మంచి చెడులు చెప్పే తల్లి విలువ వెలకట్టలేనిదని అలాంటి అమ్మను గుర్తించేరోజు మే రెండవ ఆదివారం అని తెలుగు ఉపన్యాసకులు,సామాజికవేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ శనివారం ఒక ఒక ప్రకటనలో పేర్కొన్నారు.నేటి అంతర్జాతీయ మాతృ దినోత్సవ0 గురించి మాట్లాడుతూ తల్లి ప్రేమకు ఎలాంటి కల్మషం ఉండదని ఆ ప్రేమను వెలకట్టలేమని ఏమీ ఆశించకుండ ప్రేమను పంచేది అమ్మ అని,సృష్టిలో అమ్మను మించిన దైవం లేదన్నారు. ఎంత కష్టమైనా పిల్లల భవిష్యత్తు కోసం జీవితాన్ని మాతృమూర్తి అంకితం చేస్తుందని అలాంటి తల్లి ప్రత్యేకతను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అమ్మ పిల్లల సుఖ సంతోషాలను కోరుకుంటుందని అమ్మ కష్టాన్ని అందులోనే మర్చిపోతుందని ఆమె కండ్లల్లో చూసే ప్రయత్నం కావాల్సింది చేసేవారు కరువైపోతున్నారని,అమ్మ రుణం తీర్చుకోలేనిదని,నవ మాసాలు మోసి పెంచి పెద్ద చేసేది అమ్మే అన్నారు.ఎన్ని కష్టాలు ఎదురైనా ఓర్పుతో, సహనంతో భరిస్తూ కన్నవారి కోస0 పరితపిస్తుందన్నారు.తల్లి హృదయం బుడిబుడి నడకల నుండి బిడ్డ ఎదిగే వరకు ప్రతి అడుగులో తల్లి పడే కష్టం అంతో ఇంతో కాదు.పిల్లల ఎదుగుదలకు అభివృద్ధికి కష్టపడుతున్న తల్లికి ఎంత చేసినా తక్కువే అన్నారు.కడ శ్వాస వరకు పిల్లల ఎదుగుదలకే పరితపిస్తుందని ఇంత చేస్తున్న తల్లికి ఇచ్చే గౌరవం తక్కువే అని పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులను మరిచేవారు నేటి సమాజంలో చాలా మంది ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తల్లిదండ్రుల రుణం వెలకట లేనిదని కనీసం వృద్ధాప్యంలోనైనా వారిని కష్టపెట్టకుండా మనసు నొప్పించకుండా ఉంటే చాలు అన్నారు.నిరంతరం పిల్లల సుఖసంతోషాలను తల్లి కోరుకుంటుందని లోకం మారిపోయిన అమ్మ మారదని,అమ్మకోసం సంతానం కండ్లలో కాసింత నీళు ఉంటే చాలని పేర్కొన్నారు.నేటి హైటెక్ మోజులో విడివిడి కాపురాలు వెలగబెడుతున్న సంతానం ఈ హైటెక్ మోజులో పడిపోయి ఒంటరి చేస్తున్నారని అమ్మను వంతుల వారీగా వారి ఆలనా పాలనా చూస్తున్నారని,విదేశాలలో ఉంటున్న వారు ఉద్యోగాలు చేస్తున్న దంపతులు అయితే అమ్మను కేవలం తమ పిల్లల కేర్ టేకర్ గా ఇంటి వాచ్ మెన్ గా అమ్మ సేవలను వినియోగించుకుంటున్నారన్నారు.పూటకు ముద్ద అన్నం సైతం కలిసి తల్లితో భోజనం చేసే సమయం ఇవ్వడం లేదని అమ్మ పట్ల గౌరవం,ఆప్యాయత,ప్రేమ, మానవత్వం లేకుండా వ్యవహరించే సంతానం సంఖ్య రోజు రోజుకి పెరుగుతోందని పిల్లలు తమను పట్టించుకోవడం లేదని చెప్పుకునే పరిస్థితి కల్పిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మాతృ దినోత్సవం రోజైనా తల్లులు ఏం కోరుకుంటారో వారికి ఏం కావాలో గమనించే దిశగా పయనిద్దాం అని మహేష్ గౌడ్ కోరారు.

# డెంటల్ సర్జన్ డాక్టర్ పి. వినోద్ నేతృత్వంలో లోకల్ అనస్థీషియా (మత్తు ఇంజెక్షన్) ఇచ్చి ఆమెకు బోన్ ప్లాటింగ్‌తో ఫ్రాక్చర్ రిడక్షన విజయవంతం







మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మే 10,నివాస్ న్యూస్ ప్రతినిధి:-

మల్కాజ్‌గిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అధునాతన డెంటల్ కేర్ యూనిట్‌లో అత్యాధునిక దంత చికిత్స సేవలు అందుబాటులో ఉన్నాయి. ఈ సందర్భంగా, 39 సంవత్సరాల వయస్సు గల శ్రీమతి నర్మద అనే మహిళా రోడ్డు ప్రమాదంలో గాయపడి, మాక్సిల్లా ఎముక విరిగిన (దవడ పైభాగం) (పిరమిడల్ - లెఫోర్ట్ 2 ఫ్రాక్చర్) సమస్యతో చికిత్స కోసం వచ్చారు. డెంటల్ సర్జన్ డాక్టర్ పి. వినోద్ నేతృత్వంలో లోకల్ అనస్థీషియా (మత్తు ఇంజెక్షన్ ) ఇచ్చి ఆమెకు బోన్ ప్లాటింగ్‌తో ఫ్రాక్చర్ రిడక్షన్ విజయవంతంగా నిర్వహించారు.మెడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. ఉమా గౌరి మాట్లాడుతూ మల్కాజ్‌గిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పి. వినోద్ ఆధ్వర్యంలో ఉచిత దంత సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఈ సేవలు ప్రజల ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.

# ప్రెస్ క్లబ్ ఆఫ్ నాగారం నూతన కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నిక





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే,10 నివాస్ న్యూస్ ప్రతినిధి:- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలంలో ప్రెస్ క్లబ్ ఆఫ్ నాగారం నూతన కార్యవర్గం గురువారం జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఏర్పడింది. క్లబ్ ఆవరణలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో సీనియర్ పాత్రికేయుడు శివకుమార్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. బొడిగె రజినీకాంత్ జనరల్ సెక్రెటరీగా ఎన్నికవ్వగా, చంచల సంతోష్ కుమార్, నరేష్ కుమార్ లు వైస్ ప్రెసిడెంట్ పదవులు చేపట్టనున్నారు. జాయింట్ సెక్రెటరీలుగాబసవరెడ్డి,దినేష్ కుమార్ ఎన్నిక కాగా, గురుమూర్తి, బాలకిషన్ లు కోశాధికారులుగా బాధ్యతలు స్వీకరించనున్నారు. నూతన కమిటీకి గండి కరుణాకర్ గౌడ్, సాయికరణ్, నరసింహ,నరేష్ రెడ్డి,సతీష్‌కుమార్,చిత్తారి రాజు సలహాదారులుగా వ్యవహరించనున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను పలువురు పాత్రికేయులు, శ్రేయోభిలాషులు అభినందించారు. రాబోయే రోజుల్లో ప్రెస్ క్లబ్ మరింత క్రియాశీలకంగా పని చేస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని ఎమ్మెల్యేకు అవ్వాన పత్రిక అందజేత.

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ0 మాగనూర్ మండల కేంద్రంలో. నేటి నుంచి 14 బుధవారం.వరకు జరుగే మాగనూర్. మండల. కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని శనివారం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికు అవ్వానం పత్రికను అందజేశారు అత్యంత వైభవంగా జరిగే బ్రహ్మోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తారని కమిటీ సభ్యులు దండు ఆంజనేయులు.చెప్పారు ఈ కార్యక్రమంలో మాగనూరు. మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్. ఆలయ కమిటీ సభ్యులు నరసింహారెడ్డి వాకిటి శ్రీనివాసులు దండు సత్యప్ప రమేష్ గౌడ్. గ్రామ పెద్దలు తదితరులు. పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రభుత్వం 'ఆపరేషన్ చేయూత' ఎఫెక్ట్ 38 మంది మావోయిస్టుల లొంగుబాటు

## ఛత్తీస్‌గఢ్‌లో వివిధ కేడర్లలో పనిచేసిన సభ్యులు
## లొంగిపోయినవారికి తక్షణ ఆర్థిక సహాయం అందజేత
## ఈ ఏడాది ఇప్పటివరకు 265 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు పోలీసులు వెల్లడి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 10**

తెలంగాణ ప్రభుత్వ కల్పిస్తున్న పునరావాస విధానాలు, శాంతియుత జీవనంపై ఆశతో, నిషేధిత సీపీఐ-మావోయిస్టు పార్టీకి చెందిన 38 మంది సభ్యులు శుక్రవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఛత్తీస్‌గఢ్‌లో వివిధ హెూదాల్లో పనిచేస్తున్న వీరు జనజీవన స్రవంతిలో కలిసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎదుట ఈ 38 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు పార్టీ సభ్యులు, 16 మంది మిలీషియా సభ్యులు, ఏడుగురు గ్రామ కమిటీ సభ్యులు, ఆరుగురు క్రాంతికారి ఆదివాసీ మహిళా సంఘటన్ సభ్యులు, ముగ్గురు చేతన నాట్యమంచ్ సభ్యులు, నలుగురు గెరిల్లా రివల్యూషనరీ డిస్ట్రిక్ట్ సభ్యులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. లొంగిపోయిన వారికి పునరావాసం నిమిత్తం ప్రభుత్వం తరపున తక్షణ ఆర్థిక సహాయంగా చెక్కులను ఎస్.పి అందజేశారు. జనజీవన స్రవంతిలో కలిసి సాధారణ జీవితం గడపాలనుకునే పార్టీ సభ్యులు తమ సమీపంలోని పోలీస్ స్టేషన్ లేదా జిల్లా ఉన్నతాధికారులను వారి కుటుంబ సభ్యుల ద్వారా గానీ, నేరుగా గానీ సంప్రదించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన పార్టీ సభ్యుల జీవనోపాధికి, పునరావాసానికి ప్రభుత్వం తరపున అన్ని రకాల ప్రయోజనాలు అందేలా జిల్లా పోలీసు యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. "తెలంగాణ ప్రాంతానికి చెందిన అగ్రశ్రేణి మావోయిస్టు నాయకులు జనజీవన స్రవంతిలో



కలవాలనుకుంటే, వారికి ప్రత్యేక నగదు పురస్కారాలు, ఇతర పునరావాస సౌకర్యాలు తక్షణమే అందించేందుకు పోలీసు శాఖ కృషి చేస్తుంది" అని ఆయన తెలిపారు.

# "స్త్రీకి గౌరవం ఇచ్చింది మతం కాదు..!"

స్త్రీ సామాజికంగా, మతపరంగా ఎన్నో పరిమితుల్లో కట్టుబడినదే. మసీదు మౌలానా గా ఆమెను చూడలేము, ఆలయంలో ప్రధాన పూజారిగా ఆమె స్థానం లేదు, చర్చిలో ఫాదర్ స్థానాన్ని ఆమె అధిగమించలేదు. మత పరంపరలు స్త్రీని ఒక గృహిణిగా, సేవకురాలిగా మాత్రమే చూశాయి. ఆమె సామర్థ్యం, నాయకత్వాన్ని గుర్తించలేకపోయాయి.

కానీ రాజ్యాంగం అలాంటి అన్యాయాలను ఛేదించింది.

అదే స్త్రీం రాష్ట్రపతిగా దేశాన్ని నడిపింది, ప్రధానమంత్రిగా పాలన సాగించింది, ఎంపీగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా, కలెక్టరుగా, సర్పంచ్‌గా, కార్యదర్శిగా అధికారం చేపట్టింది. ఆమెకు సమాన హక్కులు కల్పించినది మతం కాదు రాజ్యాంగం. ఈరోజు 'ఆపరేషన్ సింధూర్' వంటి సాహసోపేతమైన రక్షణ దళ కృషికి ఒక మహిళ నాయకత్వం వహించగలగడం ఒక సామాన్య సంఘటన కాదు. ఇది భారత రాజ్యాంగం ఇచ్చిన ఆత్మవిశ్వాసానికి స్వేచ్ఛకు గౌరవానికి గల సాక్ష్యం. మతం ఎక్కడ అసమానతను పెంచిందో రాజ్యాంగం అక్కడ సమానతను కల్పించింది. మతాలు స్త్రీని అడ్డుకున్నా, రాజ్యాంగం ఆమెను ముందుకు నడిపించింది. స్త్రీకి గౌరవం, హక్కులు, స్వేచ్ఛ ఇచ్చినది మతాలు కావు. భారత రాజ్యాంగమే ఆమె ఎదుగుదలకు బలమైన ఆధారంగా నిలిచింది. అందుకే రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి. అది నైతిక బాధ్యత మాత్రమే కాదు మన సమాజ న్యాయబద్ధతకూ, ప్రజాస్వామ్య విలువలకూ అద్దం పడుతుంది.



# విజయవాడ హైవేపై శాటిలైట్తో టోల్!



**విజయవాడ నివాస్ న్యూస్ మే 10**

హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై తెలంగాణలో పంతంగి (చౌటుప్పల్), కొర్లపహాడ్ (కేతేపల్లి), ఏపీలో చిల్లకల్లు (నందిగామ) టోల్ ప్లాజాల వద్ద ప్రస్తుతం శాటిలైట్ ద్వారా టోల్ వసూలు జరుగుతోంది. వాహనం ఆగనవసరం లేకుండానే శాటిలైట్ విధానం ద్వారా టోల్ దానికదే వసూలవుతోంది. దీంతో తమ వాహనాలకు ఫాస్టాగ్ లేకున్నా టోల్ చెల్లింపు ఎలా జరిగిందా! అని వాహనదారులు ఆశ్చర్యపోతున్నారు.

# గురునానక్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థిని హాస్టల్లో ఉరివేసుకొని ఆత్మహత్య

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 10 గురునానక్ ఇంజినీరింగ్ కాలేజీకి చెందిన విద్యార్థిని హాస్టల్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. లిఖమ్మం జిల్లా, తల్లాడ మండలం, కురన వెల్లి గ్రామానికి చెందిన అల్లూరి భావన(22), తండ్రి పేరు శశిరెడ్డి. కాగా రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి సమీపంలో ఉన్న గురునానక్ ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ థర్డ్ ఇయర్ చదువుతోంది. కాగా శనివారం ఉదయం 10 గంటలకు హాస్టల్ లో ఉరివేసుకొని చనిపోయింది. భావన తల్లిదండ్రులు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నారు. వీరికి ఇద్దరు కూతుర్లు, మరొక అమ్మాయి జూబ్లీహిల్స్ లో బిఎస్సి నర్సింగ్ చదువుతుంది. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.



# 60,000 లంచం తీసుకు ఉండగా పట్టివేత

**రాజన్న సిరిసిల్ల జిల్లా నివాస్ న్యూస్ మే 10**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు ఇరిగేషన్ ఏడవ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎర్రం రెడ్డి అమరేందర్ రెడ్డి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు.జిల్లాలోని ఓ చెక్ డ్యామ్ నిర్మాణ పనులకు సంబంధించి బిల్లుల రికార్డులు నమోదు చేసేందుకు. కాంట్రాక్టర్ వద్ద నుండి 60 వేలు లంచం తీసుకుంటుండగా కరీంనగర్ ఏసీబీ డి.ఎస్.పి రమణ మూర్తి నేతృత్వంలోని బృందం పట్టుకుంది నిందితున్ని కరీంనగర్ ఎస్ సి బి కోర్టుకు ప్రవేశపెట్టనున్నారు

తప్పించుకునేందుకు

మురందర్ రెడ్డి కి కాంట్రాక్టర్ రూ. 60 వేలు లంచం ఇస్తుండగా పట్టుకోవాలని ఏసీబీ అధికారులకు అతను తీసుకున్న డబ్బుల గురించి ఆరా తీయగా సీసీ కెమెరా రికార్డులను పరిశీలించటంతో గోడ అవతల విసిరేసినట్లుగా ఉన్న ఫుటేజ్ ఆధారంగా అతన్ని అరెస్టు చేశారు

చుట్టూ వివాదాలే

ఎర్రం రెడ్డి నరేందర్ రెడ్డి సుదీర్ఘకాలంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పనిచేస్తున్నాను కాంట్రాక్టర్ ముప్పతిప్పలు పెట్టడం తాను గా వ్యవహరించని వారిని టార్గెట్ చేయడం కామన్ ఉన్నట్లుగా తెలుస్తుంది శనివారం ఏసీబీ అధికారులకు పట్టించిన కాంట్రాక్టర్ ను కూడా చాలాసార్లు ఇబ్బందులకు గురి చేసినట్టుగా తెలుస్తుంది దాదాపు మూడేళ్లుగా ఆయన నిర్మించిన చెక్ డాం సంబంధించిన ఫ్రెండ్స్ ఎంబి రికార్డ్స్ తయారు చేయడంలో నిర్లక్ష్యం గ వ్యవహరించారన్నఆరోపణలు ఉన్నాయి. ఇరిగేషన్ ఉన్నత అధికారులు కూడా జోక్యం చేసుకొని సదర్ కాంట్రాక్టర్ ని ఇబ్బందులకు గురి చేయడం కూడా సరికాదని చెప్పిన వినిపించుకోకుండా పనులకు సంబంధించిన రికార్డ్ కార్డ్లో క్రాస్ గా గీతలు పెట్టినట్టుగా కూడా తెలుస్తుంది. ముస్తాబాద్ మండలంలోని ఆవునూరు కొండాపూర్ గ్రామాల మధ్య నిర్మించిన చెక్ డాం బిల్లుల కోసం కాంట్రాక్టర్ కాళ్లు అరిగేలా తిరిగిన ఈ ఈ మాత్రం కనికరించలేదని ఆవేదన వ్యక్తం చేశాడు పని పూర్తిచేసిన బిల్లులు సకాలంలో రాకపోవడంతో భారీ మొత్తం డబ్బు చేతికి రాకపోవడంతో ఏ సి బి అధికారులను ఆశ్రయించినట్టు గా సమాచారం. మరోవైపున వేములవాడ మీదుగా ప్రవహిస్తున్న మూలవాగుపై చెక్ డాం నిర్మాణం కోసం కాంట్రాక్టు దక్కించుకున్న ఏజెన్సీ తో సంబంధం లేకుండా మరో ఏజెన్సీ జయవరం సమీపంలో రెడ్ మిక్స్ ప్లాంట్ నిర్మించుకుంది బఫర్ జోన్ కావడంతో పాటు ఇక్కడి ఇసుక వినియోగించుకునేందుకు మైనింగ్ విభాగము నుండి కూడా అనుమతులు తీసుకోకుండానే రెడ్ మిక్స్ కాంక్రీట్ ప్లాంట్ (ఆర్ ఎం సి) నిర్మించుకున్నారని పెద్దిరాజు హరిరాజు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన ఈ ప్లాంట్ కేవలం జయవరం కోసం



మాత్రమే ఏర్పాటు చేసుకున్నట్లుగా చెప్పుకున్నారు. అయితే రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో వేరే ప్రాంతంలో నిర్మాణం అవుతున్న వంతెనకు కాంక్రీట్ అవసరం ఉందని, ఈ ప్లాంట్ నుండి సేకరించుకునేందుకు అనుమతులు ఇవ్వాలని ఆర్ అండ్.బి అధికారులకు లేఖ రా

వ్రాశారు. ఎందుకు సమ్మ తీస్తూ ఇరిగేషన్ ఈ ఈ అమరేందర్ రెడ్డి మరో లేక ఇచ్చారు. అసలు అనుమతి లేకుండానే (ఆర్ ఎం సి )ప్లాంట్ నిర్మించడమే నిబంధనలకు విరుద్ధం. అంటే ఇతర పనులకు కూడా ఇదే ప్లాంట్ నుండి కాంక్రీట్ పంపించేందుకు పర్మిషన్ ఇవ్వడం సరికాదని హరి రాజు తన ఫిర్యాదులు పేర్కొన్నారు. ఈ విషయంపై కూడా అప్పటి ప్రభుత్వం ఓ కమిటీని వేసి వాస్తవ పరిస్థితులపై నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. మైనింగ్ అధికారులు ఇసుక వినియోగించేందుకు తమ విభాగము నుండి సదర్ ఏజెన్సీ ఎలాంటి అనుమతులు తీసుకోలేదని వివరించింది. ఫిర్యాదు చేసిన పెద్దిరాజు హరిరాజు కూడా విచారణ కమిటీ ముందు హాజరై వాస్తవాలను వివరించా రు. దాదాపు మూడేళ్లుగా ఈ (ఆర్ ఎం సి) ప్లాంట్ విషయంలో ఆయా శాఖల మధ్య విచారణ కొనసాగుతున్నప్పటికీ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇవే కాకుండా చాలా విషయాల్లోనూ ఈ ఈ అమరేందర్ రెడ్డి నిర్ణయాలు వివాదాస్పదంగానే ఉండేవని ఇరిగేషన్ విభాగం తో పాటు కాంట్రాక్టర్ వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఏది ఏమైనా ఇప్పటికే ఏఎంసి హరీ రామ్ పై ఆదాయానికి మించి ఆస్తులు కేసు నమోదు కాగా తాజాగా అదే ఇరిగేషన్ విభాగానికి చెందిన ఈ ఈ ఏసీబీకి పట్టు పడడం మాత్రం.సంచలనంగా మారింది.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెం వేదికగా మంత్రి పై లంబడోళ్ల లడాయి: మోతిలాల్ నాయక్

## లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలి




**నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ యాడ్ కేంద్రంలో శనివారం సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ విలేకర్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో సేవాలాల్ బంజారా సంఘం సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ బంజారా సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు కొర్ర మోతిలాల్ హాజరై మాట్లాడారు. ఏవేవో హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 17 నెలల కాలం గడుస్తున్న లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. రెడ్డి రాజ్యంలో లంబాడీలకు సముచిత స్థానం ఇవ్వడం లేదని మండిపడ్డారు. కొత్తగూడెం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని లంబాడి సామాజిక వర్గానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం వేదికగా రెడ్డి రాజ్యంపై లంబడోళ్ళ లడాయి షురూ చేస్తామని చెప్పారు. ఏజెన్సీ జిల్లాలో ఏజెన్సీ చట్టాలపై సామాన్య గిరిజనుడు ప్రశ్నిస్తే అక్రమ కేసుల్లో ఇరికించి జైళ్ళకు పంపిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి చర్యలను తిప్పి కొడతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర,జిల్లా, వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆదివారం 11 వ తారీకు అధికార లాంఛనాలతో వీర జవాన్ అంత్యక్రియలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 10**

పాకిస్తాన్ కాల్పులతో వీర మరణం పొందిన అగ్నివీర్ మురళి నాయక్ భౌతికకాయం ఈ రోజు స్వగ్రామం చేరుకోనుంది. మురళి నాయక్,స్వస్థలం శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలోని కళ్ళి తాండ. ఆ గ్రామానికి ఈ రోజు రాత్రి 10 గంటలకు మురళి భౌతి కకాయం చేరుకోనుంది. రాత్రి 7 గంటలకు గుమ్మయగారిపల్లి గ్రామం నుంచి భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. రేపు మధ్యాహ్నం అంత్యక్రియ లు పూర్తి అయ్యే అవకాశం ఉంది. మురళి నాయక్ చివరి చూపు కోసం ప్రజలు భారీగా తరలి వచ్చే అవకాశం ఉంది. అధికారిక, సైనిక లాంఛ నాలతో రేపు మధ్యాహ్నం మురళి నాయక్? అంత్య క్రియలు నిర్వహించను న్నారు.

# పాక్ కుట్రలకు చరమగీతం పాడాలి పిట్టా శ్రీనివాసరెడ్డి

**న్యూఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 10**

భారత త్రివిధ దళాల బలమైన సైనిక సామర్థ్యం, ఆధునిక రాడార్, మిస్సైల్, డ్రోన్ వ్యవస్థలను తట్టుకోలేని పరిస్థితిలో ఉన్న పాకిస్తాన్, తాత్కాలిక కాల్పుల విరమణ కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు ఇతర దేశాల శరణు వెడుతోంది. ఇది పాక్ యొక్క దయనీయ పరిస్థితిని స్పష్టంగా చూపిస్తున్నదని సుప్రీంకోర్టు న్యాయవాది, బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకుడు పిట్టా శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భారత్‌తో జరిగిన యుద్ధాల్లో పలు మార్లు ఓడిపోయిన పాకిస్తాన్, నేరగాళ్ల మాదిరిగా కుట్ర, కుతంత్రాలు కొనసాగిస్తూ మళ్లీ ప్రపంచ దేశాలను మోసం చేయడం అలవాటుగా చేసుకుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత భద్రతను భంగం పరచే ఉగ్రవాద సంస్థలకు ఐ.ఎం.ఎఫ్ ద్వారా తీసుకున్న రూ. 8,400 కోట్ల రుణాన్ని వినియోగించనుందని తెలుసా కూడా, ఐ.ఎం.ఎఫ్

ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయడం భారత వ్యతిరేక చర్య అని విమర్శించారు.

ఈ నిధులను ఉగ్రవాద కార్యకలాపాలకు వినియోగించే పాక్‌కు రుణాలను మంజూరు చేయవద్దని, ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా కి కూడా విజ్ఞప్తి చేశారు. పాక్ విధానాలు పూర్తిగా భారత్ వ్యతిరేకంగా ఉండటమే కాకుండా, నిందిత పద్ధతుల్లో ప్రవర్తిస్తూ వేలాది మంది భారతీయుల ప్రాణాలను బలిగొన్న చర్యలను గుర్తు చేశారు. భారతదేశం అన్ని దేశాలకు స్పష్టమైన సమాచారం ఇచ్చి, పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి భారత అధీనంలోకి తీసుకుని, అవసరమైతే



లాహెూర్, ఇస్లామాబాద్ వరకూ భారత సైన్యం చేరి పాక్‌కు బుద్ధి చెప్పాలని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, ఎస్. జయశంకర్ గార్లకు పిట్టా శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# "పాక్ యుద్ధం వేళ 'ఆపరేషన్ కగార్'కు బ్రేక్..!

**ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి నివాస్ న్యూస్ మే 10**

భారత-పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు రోజురోజుకూ పెరుగుతున్న తరుణంలో, దేశ భద్రత ప్రాధాన్యతగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అంతర్గతంగా నక్సలైట్లు, మావోయిస్టుల దళాలపై దాడులకు ఉపయోగిస్తున్న లి'ఆపరేషన్ కగార్'లిను తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ నిర్ణయం క్రమంలో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో మావోయిస్టుల గుట్టలపై కూంబింగ్ చేస్తోన్న సీఆర్‌పీఎఫ్, కోబ్రా బలగాలకు వెనక్కు రమ్మని ఆదేశాలు జారీ అయ్యాయి. పాక్‌తో యుద్ధం నేపథ్యంలో గుజరాత్, రాజస్థాన్, జమ్ము, కాశ్మీర్ సరిహద్దులకు ఈ బలగాలను తరలించేందుకు చర్యలు చేపట్టినట్టు కేంద్రం చెబుతోంది. ఇటీవల ములుగు జిల్లాలోని లంకెపల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు కమాండోలు ప్రాణాలు కోల్పోయిన విషాద సంఘటన మరిచిపోలేను. ఆ ఘటన తర్వాత ప్రాంతంలో భయభ్రాంతులకు గురైన ఆదివాసీ జనజీవితానికి కేంద్రం నిర్ణయం ఊరటగా కనిపిస్తోంది. అయితే, ఇది తాత్కాలిక నిర్ణయమేనని భద్రతా వర్గాలు చెప్పినా... స్థానిక ఆదివాసులకు మాత్రం ఇది పునశ్చేతనకు మార్గం అవుతుందనే ఆశలు మెదులుతున్నాయి. మావోయిస్టుల భయంతో మూలాల అభివృద్ధి వెనక్కి పోయింది. బాండా గదుల్లా



మారిన కొండల్లో మళ్లీ విద్య, వైద్యం, జీవనోపాధి సందేశాలు ప్రతిధ్వనించాలంటే, శాంతికి స్థిరత అవసరం. కేంద్రం నిర్ణయం దానికి నాంది కావాలన్నది ఆదివాసుల ఆకాంక్ష. అయితే ఈ నిర్ణయం మరో కోణంలో కూడా ప్రశ్నలకు తావిస్తోంది. ఇప్పటికీ పూర్తిగా నిర్మూలించబడని మావోయిస్టు శక్తులకు ఈ విరామం మళ్లీ శ్వాస ఇస్తుందా? గ్రామాల్లో శాంతిని మళ్లీ బాంబుల నీడగా మార్చుతుందా?

# గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా నేటి నుంచి మిస్ వరల్డ్ పోటీలు

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 10

తెలంగాణ ఖ్యాతిని ప్రపం చానికి చాటేలా, పర్యాటక రంగానికి మరింత ఊతం ఇచ్చేలా మిస్ వరల్డ్ పోటీ లకు సర్కార్ ఘనమైన ఏర్పాట్లు చేసింది. నేటి నుంచి ఈ నెల 31 వరకు జరగనున్న ప్రపంచ సుందరి పోటీల ప్రారంభ కార్యక్రమం గచ్చిబౌలి ఇండోర్ స్టేడి యంలోఈరోజు సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభం కానున్నాయి,ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు ప్రముఖు లు పాల్గొననున్నారు. 120 దేశాల అందమైన భామలు పోటీపడుతున్న వేడుకలను వీక్షించేందుకు సామాన్య పౌరులకు సైతం సర్కారు అవకాశం కల్పించింది. 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ప్రభుత్వం ఆతిథ్యమిస్తోం ది. రాష్ట్రంలో తొలిసారిగా జరగనున్నందున ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఏర్పాట్లు పూర్తి చేసింది. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో సాయంత్రం ప్రపంచసుందరి పోటీల ప్రారంభోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించను న్నారు. 120 దేశాల సుందరీమణులు తమ జాతీయ జెండాలతో పరేడ్ చేయనున్నారు. ఈ వేడు కల్లో తెలంగాణ ప్రత్యేకమైన పేరిణి, గుస్సాడీ నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్ష ణగా నిలవనున్నాయి. గచ్చిబౌలి స్టేడియంలో జరిగే ప్రారంభ వేడుకకు 3 వేల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు. శు క్రవారం సాయంత్రానికి 108 దేశాల నుంచి అందగత్తెలు రాష్ట్రానికి చేరుకోగా, ఈ మధ్యాహ్నా నికి మిగతా వారు చేరుకుం టారని నిర్వాహకులు చెబుతున్నారు.

ప్రపంచానికి చాటి చెప్పడమే లక్ష్యం!

తెలంగాణలో సుందర పర్యాటక ప్రాంతాలను ప్రపంచానికి చాటి చెప్పడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రేవంత్ రెడ్డి,సర్కార్ నిర్వహిస్తోంది. చారిత్రక ప్రదేశాలు, సంప్ర దాయ కళలు, యునెస్కో గుర్తించిన సంపదను మిస్ వరల్డ్ పోటీదారులకు చూపనుంది. బుద్ధవనం, నాగార్జున సాగర్, వరంగల్ కోట, రామప్ప ఆలయం, వేయి స్తంభాల గుడి, యాదగిరి గుట్టను చుట్టొచ్చేలా ప్రణా ళిక వేశారు.



చార్మినార్, లాడ్ బజార్, చౌమహల్లా ప్యాలెస్‌తో పాటు పోచం పల్లి ఇక్కత్ డిజైన్లను వివిధ దేశాలసుందరీమణులు సందర్శించనున్నారు. పౌరుల రక్షణ కోసం తీసుకుంటున్న చర్యలు వివరించేందుకు కమాండ్ కంట్రోల్ కేంద్రానికి, మెడికల్ టూరిజంలో భాగంగా ఏఐ జీ ఆస్పత్రిని అందాల భామలకు చూపనున్నారు.

# టర్కీ డ్రోన్లతో పాక్ దాడులు చేసింది కల్నల్ సోఫియా ఖురేషి

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 10

పాకిస్తాన్ దాడులు, భారత్ ప్రతి చర్యలపై విదేశాంగ, రక్షణశాఖల అధికారులు బ్రీఫింగ్ ఇచ్చారు. నిన్న రాత్రి మన సైనిక స్థావరాలే లక్ష్యంగా పాకిస్తాన్ దాడులు చేసిందని కల్నల్ సోఫియా ఖురేషి తెలిపారు. పాకిస్తాన్ ప్రయోగించిన డ్రోన్లను సమర్థంగా కూల్చేశామన్నారు. యూ 4 ఎయిర్ పోర్టులు లక్ష్యంగా పాకిస్తాన్ డ్రోన్లను ప్రయోగించిందని చెప్పారు. 36 చోట్ల చొరబాట్లకు యత్నించిందన్నారు. భటిండా, ఉదంపూర్ ఎయిర్ పోర్టులు లక్ష్యంగా పాక్ దాడులు చేసిందని వెల్లడించారు. భారత గగనతలంలోకి పాక్ డ్రోన్లు, యుద్ధ విమానాలు వచ్చా యని.. వాటిని భారత్ కూల్చేసిందని సోఫియా ఖురేషీ వివరించారు. మే 7, 8వ తేదీల రాత్రి.. సైనిక మౌలిక సదుపాయా లను లక్ష్యంగా చేసుకునే ఉద్దేశ్యంతో పాకిస్తాన్ సైన్యం మొత్తం పశ్చిమ సరిహద్దు అంతటా భారత గగనతలాన్ని అనేకసార్లు ఉల్లంఘించింది. ఇది మాత్రమే కాదు, పాకిస్తాన్ సైన్యం నియంత్రణ రేఖ వెంబడి భారీ క్యాలిబర్ ఆయుధాలను కూడా ప్రయోగించింది. 36 ప్రదేశాల్లో చొరబాటుకు ప్రయత్నించడానికి దాదాపు 300 నుండి 400 డ్రోన్లను ఉపయోగించారు. భారత సాయుధ దళాలు ఈ డ్రోన్‌లలో చాలా వాటిని కూల్చివేశాయి" అని కల్నల్ సోఫియా తెలిపారు. సుమారు 400 పాక్ డ్రోన్లు దాడులు చేశాయని వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ తెలిపారు. పాక్ డ్రోన్లను కూల్చేశామన్నారు. పాక్ దాడులను భారత వాయు సేన సమర్థంగా తిప్పి కొట్టిందని వెల్లడించారు. పాకిస్తాన్ దాడికి ప్రతి స్పందనగా,




పాకిస్తాన్‌లోని నాలుగు వైమానిక రక్షణ ప్రదేశాలపై సాయుధ డ్రోన్‌లను ప్రయోగించారు. వాటిలో ఒక డ్రోన్ AD రాడార్‌ను నాశనం చేయగలిగింది. పాకిస్తాన్ భారీ-క్యాలిబర్ ఆర్టిలరీ గన్స్, సాయుధ డ్రోన్‌లను ఉపయోగించి నియంత్రణ రేఖ వెంబడి ఫిరంగి దాడు లను కూడా నిర్వహించింది. దీని ఫలితంగా భారత ఆర్మీ సిబ్బందికి కొంత నష్టం జరిగింది. గాయాలు అయ్యాయి. భారత ప్రతీకార కాల్పుల్లో పాకిస్తాన్ సైన్యం కూడా పెద్ద నష్టాలను చవిచూసింది" అని వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ చెప్పారు.

# తెలంగాణలో నూతన రాజకీయ విధానం..!

## "ప్రజలే ప్రభువులు" నినాదంతో పార్టీ ఆవిర్భావం!
## పౌరుల ఓటు హక్కు మహా ఆయుధం..!
## అధికార పగ్గాలు చేజారితే బానిసలం..!

హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ మే 10:

న్యాయం కోసం ప్రజలే కథానాయకులు – పాలనలో పౌరుల ప్రతినిధిత్వానికి పునాది హకును వేరే వాళ్ల చేతుల్లో కాకుండా, నేరుగా ప్రజల చేతుల్లోకి తెచ్చే ధ్యేయంతో 'ప్రజలే ప్రభువులు' అనే ఉద్యమ పార్టీ జనప్రభంజనంలా ముందుకు వస్తోంది. ఇది కేవలం ఓ ఎన్నికల పార్టీ కాదు – ఇది ప్రజాస్వామ్యాన్ని పునర్నిర్వచించే ప్రజాస్వర ఉద్యమం. కులం, మతం, వర్గాలకు ముగింపు పలికే ఉద్యమం – మానవతకు నూతన బాట "ప్రతి మనిషే రాజు – ప్రతి ఓటే రాజ్యాధికారం!" కుల, మత, వర్గాల పేరుతో ఓట్లను కొల్లగొట్టే రాజకీయాలకు 'గుడ్‌బై' చెప్పే సమయం వచ్చిందన్న సందేశంతో ప్రజల ఊపిరి ఈ పార్టీ నినాదంలో ఊగిపోతోంది.

రుద్రమదేవి ధైర్యం, వేమన తత్త్వం – ప్రజల శక్తికి స్ఫూర్తి!

ధైర్యాన్ని రుద్రమదేవి నుండి, ధర్మాన్ని వేమన నుండి, స్ఫూర్తిని శ్రీశ్రీ ఆశయాల నుండి గ్రహించిన ఈ ఉద్యమం, సమాజంలో మార్పు కోసం మూడింతల బలం సంతరించుకుంది.

"పాలన మతానికి కాదు – అది ప్రజాస్వామ్యం

ప్రజల శక్తే మార్పు ఆయుధం – పేదల పాలనకు శంకుపాతం

పేదల పేరిట ఇప్పటివరకు జరిగిన మోసాలకు చెక్ పెడుతూ, ప్రజలే పాలకులవుతారన్న ఆశయంతో నూతన పథకాలు రూపొందించబడుతున్నాయి. సామాజిక న్యాయం మాత్రమే కాదు – సుస్థిర అభివృద్ధికి దీటైన విధానాలతో ముందుకు సాగుతోంది.

"పల్లె నుండి పరిపాలన వరకు – ప్రజలే పాలనకు భాగస్వాములు!"

ప్రతి గ్రామంలో ఉపాధి, విద్య, వైద్య సేవలను ప్రజలే పర్యవేక్షించేలా, ప్రజలే నిర్ణయాలు తీసుకునేలా వ్యవస్థాత్మక మార్పుకు శ్రీకారం చుట్టింది ఈ ఉద్యమ పార్టీ.



వాగ్దానాలు కాదు – కార్యాచరణే లక్ష్యం!

"ప్రచారంగా మాటలు కాదు – ప్రజల కష్టమే మా మంత్రం!"

వాగ్దానాలతో మభ్యపెట్టే రాజకీయాలకు తుదిరాత రాసేందుకు, ప్రజలే గెలిపించే యోధులుగా మారేందుకు పార్టీ సిద్ధమవుతోంది.

ఇది పార్టీ కాదు – ప్రజల ఆశయాలకు ప్రతిరూపం!

మేధావులు, యువత, రైతులు, కార్మికులు, నిరుద్యోగులు – అన్నివర్గాల ఆశలకూ ఈ పార్టీ ప్రతినిధిగా మారుతోంది. "ఇప్పుడైనా మారాలి" అన్న ఆకాంక్షను ఒక ఉద్యమంగా మార్చే క్షణం ఇది.

"మనమే మార్పు – మనదే బాధ్యత!"

ఈ కొత్త రాజకీయ ప్రయాణం తెలంగాణ ప్రజల ఆశలకు నూతన దారితీస్తోంది. ఇది కేవలం ఓటింగ్ సీజన్ ఉలికిపాటు కాదు – ఇది పాలనకు ప్రజల పాత్రపై పెనుమార్పుకు నాంది.

# ఆర్మీలో చేరతారా ? వార్త హల్ చల్ - నిజమెంత ?

అమరావతి :నివాస్ న్యూస్ ప్రతినిధి.: భారత్–పాక్ ఉద్రిక్తతల వేళ ఆర్మీలో చేరతారా ? నోటిఫికేషన్ వచ్చింది అంటూ సోషల్ మీడియాలో ఓ ప్రచారం వైరలవుతోంది. అదిగో పులి.. అంటే ఇదిగో తోక.. అన్న చందంగా ఇంతలో ఈ వార్త కాస్తా సోషల్ మీడియాలో తెగ హల్ చల్ చేసింది. ప్రాదేశిక (టెర్రిటోరియల్) సైన్యంలో చేరాలంటూ సాధారణ పౌరులకు ఆహ్వానం పలికినట్టు ప్రచారం జరుగుతోంది. అంతేకాదు.. దరఖాస్తులను ఆహ్వానిస్తూ ఇండియన్ ఆర్మీ నోటిఫికేషన్ విడుదల చేసిందని కూడా పెద్ద ఎత్తున వైరల్ అవుతోంది. దీనిలో 18 ఏళ్ల నుంచి 42 ఏళ్లలోపు వారికి అవకాశం ఉంటుందని, విద్యార్హత డిగ్రీ, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, ఆదాయం కలిగి ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని కూడా పేర్కొన్నారు. కానీ.. ఆర్మీ వెబ్ సైట్‌లో కానీ.. ఆర్మీ అధికారులు కానీ.. ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటనా విడుదల చేయలేదు. ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రజల మూడ్‌ను తమవైపు తిప్పుకోవడానికి, భారత దేశ ఆర్మీ పాటవం సరిపోవడం లేదన్న ప్రచారం చేసేందుకు జరుగుతున్న కుయుక్తి ప్రచారంగా ప్రభుత్వం పేర్కొంది. ఇక టెర్రిటోరియల్ ఆర్మీ వ్యవహారానికి వస్తే.. సైనిక అధికారులను ఏటా రెండు సార్లు రిక్రూట్ మెంట్ చేసుకుంటారు. ఇది సాధారణ ప్రక్రియ. దీనికి ప్రత్యేకంగా ఇచ్చే వేతన, భత్యాలు ఉండవు. అవసరమైనప్పుడు పిలిచి.. భోజనం పెట్టి..



గౌరవార్థసేవలను వినియోగించుకుంటారు. దీని ప్రకారం.. ఈ ఏడాది మార్చి 26 నే టెర్రిటోరియల్ రిక్రూట్‌మెంటు కోసం ఆర్మీ ప్రకటన ఇచ్చింది. అయితే.. దీనిని లేటెస్టు రిక్రూట్ మెంటు అంటూ.. ప్రచారం చేస్తున్నారు.

# మృత్‌సర్‌లో రెడ్ అలర్ట్



నివాస్ న్యూస్ ప్రతినిధి

పంజాబ్: అమృత్‌సర్‌లో విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడినప్పటికీ, రెడ్ అలర్ట్ కొనసాగుతోంది. ప్రజలు తమ ఇళ్ల నుండి బయటకు రావద్దని, కిటికీల దగ్గర నిలబడవద్దని అమృత్‌సర్ జిల్లా కలెక్టర్ ఆదివారం ఉదయం 5.24 గంటలకు ఒక ప్రకటన విడుదల చేశారు. సాధారణ కార్యకలాపాలు తిరిగి ప్రారంభించేందుకు ఇప్పటివరకు ఎటువంటి ఆదేశాలు అందలేదని, ఎవరూ భయపడవద్దని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. భారతదేశం, పాకిస్తాన్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని చేసుకున్నట్లు ప్రకటన వెలువడిన కొన్ని గంటల్లోనే, పాకిస్తాన్ ఒప్పందాన్ని ఉల్లంఘించి సరిహద్దులో కాల్పులు జరిపింది. జమ్మూ %ు% కాశ్మీర్‌లోని జమ్మూ, పూంచ్ నగరాల్లో ప్రజలు సాధారణ జీవితానికి తిరిగి రావడం ప్రారంభించారు. సరిహద్దులోకి డ్రోన్లు ప్రవేశించినట్లు, ఈ ప్రదేశాలలో కాల్పులు జరిపినట్లు లేదా షెల్లింగ్ చేసినట్లు ఎటువంటి నివేదికలు లేవు.

# తాజా సమాచారం....తీరుమారని పాకిస్తాన్. భారత సరిహద్దుల్లో మళ్ళీ కాల్పులు




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 10

కాల్పుల విరమణకు అంగీకారం కుదిరినా మారని పాకిస్తాన్ బుద్ధి.. సరిహద్దు వెంబడి మరోసారి పాక్ కవ్వింపులు.. జమ్మూ సెక్టార్‌లో మరోసారి పాక్ కాల్పులు. సీజ్‌ఫైర్ అంటూనే సరిహద్దులో కాల్పులు. రాజౌరి, పూంఛ్, అక్నూర్, మొందార్,ఆర్ ఎస్ పురాలో పాక్ కాల్పులు. కాల్పుల విరమణ జరిగిన కొన్ని గంటల

వ్యవధిలోనే సీజ్ ఫైర్ ఉల్లంఘన కాల్పుల విరమణకు తూట్లు పొడుస్తూ శ్రీనగర్ ప్రాంతంలోనూ కాల్పులకు తెగబడ్డ పాకిస్తాన్

# భారత్-పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం

ఢిల్లీ:నివాస్ న్యూస్ ప్రతినిధి మే10 భారత్–పాకిస్తాన్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని రెండు దేశాలు అధికారికంగా ధృవీకరించాయి. పాకిస్తాన్ డిజిఎంఓ ఈరోజు మధ్యా హ్నం 3.35 గంటలకు భారత డిజిఎం ఓకు ఫోన్ చేసి ఈ విషయంపై చర్చించిన తర్వాత ఈ ఒప్పందం కుదిరింది. భారత కాల మానం ప్రకారం సాయంత్రం 5 గంటల నుండి అన్ని (భూ, వాయు మరియు సముద్ర) రంగాలలో కాల్పులు, సైనిక కార్యక లాపాలను ఇరుపక్షాలు నిలిపి వేయాలని అంగీకరించినట్లు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ప్రకటించారు. "పాకిస్తాన్ డిజిఎంఓ మధ్యాహ్నం 3.35 గంటలకు భారత డిజిఎంఓకు ఫోన్ చేశారు. ఈరోజు సాయంత్రం 5 గంటల



నుండి భూ, వాయు మరియు సముద్ర రంగాలలో కాల్పులు,సైనిక కార్యకలాపాలను నిలిపివేయాలని రెండు దేశాలు అంగీకరించాయి. సంబంధిత వ్యక్తులకు సూచనలు ఇచ్చాము. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ఇద్దరు డిజిఎంఓలు మరో సమావేశం నిర్వహిస్తారు "అని విక్రమ్ మిస్రీ అన్నారు. పాకిస్తాన్ కాల్పుల విరమణను ధృవీకరించిందని పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్‌లో రాశారు.

# 16న డిఎస్సీ హిందీ ఆన్‌లైన్ ఉచిత మోడల్ టెస్ట్

అమరావతి:నివాస్ న్యూస్ ప్రతినిధితమ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 16న సాయంత్రం 6నుంచి 8.30 గంటల వరకూ యాప్‌లో ఉచిత డిఎస్సీ హిందీ ఆన్‌లైన్ పరీక్షను నిర్వహిస్తున్నట్లు హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఎస్.గైబువల్లి ఒక ప్రకటనలో డిఎస్సీలో స్కూల్ అసిస్టెంట్, టిజిటి, పిజిటి హిందీ పరీక్షలకు రాష్ట్రంలోని హిందీ అభ్యర్థులంతా హాజరుకావొచ్చునని పేర్కొన్నారు. ఆన్‌లైన్ మోడల్ టెస్ట్‌తో పరీక్ష రాసే విధానం, సిలబస్ అనుసారంగా ప్రశ్నాపత్రం, సమయపాలన తదితర విషయాలపై అవగాహన కలుగుతుందని వివరించారు. హిందీ సేవాసదన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని రాష్ట్రవ్యాప్తంగా డిఎస్సీ హిందీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులంతాఈ అవకాశాన్ని సద్వినియోగం




చేసుకోవాల్సిందిగాకోరారు. మిగతా వివరాలకు సెల్ : 9581386150, 9553677119,

# చిన్న కారణాలతోనూ సుప్రీంకోర్టుకు వచ్చేస్తున్నారు

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.వి.నాగరత్న ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సర్వోన్నత న్యాయస్థానం ఫ్యామిలీ కోర్టు నుంచి బెయిల్ కోర్టు వరకు వేర్వేరు పాత్రలను పోషించాల్సివస్తోందని అన్నారు. చిన్న కారణాలతో కూడా న్యాయవాదులు సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకుంటున్నారని తెలిపారు. సర్వోన్నత న్యాయస్థానం దృష్టి సారించాల్సిన కేసులు.. ఆ విషయాన్ని అరుదుగానే పొందుతాయన్నారు. దిగువ కోర్టుల ప్రతి దశ, ఆదేశాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు నిండిపోయాయి. "హైకోర్టులు తిరిగి పంపిన కేసులు మళ్లీ సుప్రీంకోర్టుకు తిరిగి వస్తాయి. దిగువ కోర్టులు ఇచ్చే వాయిదాలు, వాదనలలో సవరణలను అనుమతించటం కోసం ఇంప్లీడ్మెంట్లకు వ్యతిరేకంగా పిటిషన్లు దాఖలవుతాయి" అని ఆమె అన్నారు. సుప్రీంకోర్టుకు భారీగా కేసులు రావటం వల్ల అసలు దృష్టి, ఉద్దేశ్యం నీరుగారిపోతున్నదని తెలిపారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సువర్ణావకాశం



బొండపల్లి, రామభద్రపురం **నివాస్ న్యూస్ ప్రతినిధి** ప్రతీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఇ పార్కును ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ఎంఎస్ఎంఇ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గజపతినగరం నియోజకవర్గ పరిధిలోని బొండపల్లి మండలం కొండకిండాం గ్రామంలో సుమారు 57.49 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఇ పార్కుకు, రామభద్రపురం మండల పరిధిలోని కొట్టక్కి గ్రామం వద్ద రూ.7కోట్లతో మంజూరైన ఎంఎస్ఎంకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన అధ్యక్షతన సభలో మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఇదొక సువర్ణావకాశమని పేర్కొన్నారు. పరిశ్రమకు అవసరమైన స్థలాన్ని అందించడంతోపాటు సబ్సిడీలు, బ్యాంకు రుణాలు, మార్కెటింగ్ అవకాశాలు, ఇతర రాయితీలు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఎంఎస్ఎంఇ పార్కులను ఏర్పాటు చేయడం ద్వారా స్థానికంగానే ఉద్యోగాలు లభిస్తాయని, వలసలను అరికట్టవచ్చునని అభిప్రాయపడ్డారు. ఈ పార్కుల్లో 24 గంటల విద్యుత్, రోడ్ల సౌకర్యం, మంచినీటి సౌకర్యంతోపాటు ట్రైనింగ్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అలాగే ఈ పార్కుల్లో ఉత్పత్తులు బయటకు తీసుకువెళ్లి రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ మాట్లాడుతూ, అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటు రాష్ట్రాభివృద్ధిలో కీలక పరిణామమని పేర్కొన్నారు. ఈ పార్కులో తొలిదశలో అభివద్ధి చేయనున్న 25 ఎకరాల్లో సుమారు 180 ప్లాట్లు రూపొందిస్తామని, వీటి ద్వారా దాదాపు 90 కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. వీటివల్ల ప్రత్యక్షంగా 1000 మందికి, పరోక్షంగా మరో 200 మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. సింగిల్ విండో విధానం ద్వారా పరిశ్రమలకు వీలైనంత వేగంగా అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా రామభద్రపురంలో కూరగాయల మార్కెట్ ఎంతో ప్రసిద్ధి చెందిందని, కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేసి దళారీ వ్యవస్థ లేకుండా రైతులకు మెరుగైన ధరలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ వచ్చే మూడేళ్లలో ఈ పార్కులన్నీ అభివృద్ధి చెందుతాయన్నారు.

కార్యక్రమంల రాష్ట్ర ఎంఎస్ఎంఇ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ శివశంకరప్రసాద్,

డిసిఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణ ఎఎంసి ఛైర్మన్ పివివి గోపాలరాజు, కూటమి పార్టీల నాయకులు కొండపల్లి కొండలరావు, రెడ్డి పావని, ఎం.సురేష్, దుర్గాప్రసాద్, ఎం.పార్వతి మాట్లాడారు. ఎపిఐఐసి జెడ్ఎం మురళీమోహన్, ఆర్‌డిఓ డి.కీర్తి, తాహశీల్దార్ డి.రాజేశ్వర్రావు, ఎంపిడిఓ కె.తులసీనాధ్ తదితర అధికారులు, సర్పంచ్ ఆదిలక్ష్మి, శ్రీదేవి తదితర నాయకులు పాల్గొన్నారు. బొబ్బిలిలో కూటమి నాయకులు బాబు,

గిరడ అప్పలస్వామి, మరిశర్ల రామారావు, మద్రాపు సురేష్, మడక తిరుపతిరావు, చింతల రామకృష్ణ,

కర్రోతు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో 20న నిరసన ప్రదర్శనలు

శ్రీకాకుళం **నివాస్ న్యూస్ ప్రతినిధి** లేబర్ కోడ్లు రద్దు, తదితర డిమాండ్‌తో ఈనెల 20న నిర్వహించనున్న అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలని జిల్లాలోని కార్మిక, రైతు సంఘాలు పిలుపు నిచ్చాయి. శనివారం నగరంలోని క్రాంతి భవన్‌లో సంయుక్త కిసాన్ మోర్చా, రైతు సంఘాల, ట్రేడ్ యూనియన్ల జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ పంటల మద్దతు ధరల చట్టం తీసుకురావాలన్నారు. రైతుల రుణాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతుల రక్షణకు సమగ్ర చట్టం చేయాలన్నారు. రైతులకు పెట్టబడి సాయంగా రూ.20 వేలు తక్షణమే చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబరు కోడ్లు రద్దు చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లు అమలు వల్ల కార్మికవర్గ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయన్నారు. వెట్టిచాకిరీ, బానిస విధానాన్ని కార్మికుల నెత్తిన రుద్దే చర్యలు సరికాదన్నారు. కార్మికవర్గం ఉద్యమించాల్సిన సమయం అసన్నమైందన్నారు. దేశవ్యాప్త సమ్మెతో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి కనువిప్పు కావాలన్నారు. ప్రభుత్వానికి ఒక కనువిప్పు కలిగేలా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇండో అమెరికన్ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంటును తిరస్కరించాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ ద్వారా రెండు వందల రోజుల పని దినాలతో పాటు, రోజువారి కూలీ రూ.600కు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఉపసంహరించి సెకీ, యాక్సిస్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలన్నారు. నూతన మార్కెట్ పాలసీని రద్దు చేయకపోతే రైతాంగం తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల వృత్తిదారుల హక్కులు కాపాడాలన్నారు.

# పాఠశాలలను ప్రయోగశాలలుగా మార్చొద్దు




విజయనగరం**నివాస్ న్యూస్ ప్రతినిధి** ప్రభుత్వ పాఠశాలలను ప్రయోగశాలలుగా మార్చవద్దని ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.ఈశ్వరరావు, గౌరవాధ్యక్షులు సదాశివరావు అన్నారు. ఎపిటిఎఫ్ 1938 జిల్లా కార్యనిర్వాహక సమితి సమావేశం శనివారం స్థానిక కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బి.బలరాం నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం జీవో నెంబర్ 117 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం తో పాటు తెలుగు మీడియం కొనసాగించాలని, ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ప్రాథమిక పాఠశాలలో 1: 20 ఉన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాలల్లో 1:45 ఉండాలని,ప్రాథమికోన్నత పాఠశాలను కొనసాగించాలన్నారు. సర్ ప్లస్ స్కూల్ అసిస్టెంట్లను ప్రాథమిక పాఠశాలకు కేటాయించడం శాస్త్రీయం కాదని అన్నారు. ఎస్‌జిటిలకు ఉద్యోగోన్నతులు కల్పించి ప్రాథమిక పాఠశాలల హెచ్ఎలుగా నియమించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.వి పైడ్రాజు, రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ ఆర్.కృష్ణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.మధుసూదన్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్‌విఎస్ఎన్ మూర్తి జిల్లా కార్యదర్శి వి.అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



సాలూరు **నివాస్ న్యూస్ ప్రతినిధి** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ముగ్గురు వ్యక్తులకు మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు, స్త్రీ, శిశుసంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖమంత్రి గుమ్మిడి సంధ్యారాణి చేతుల మీదుగా ముగ్గురు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సాలూరు పట్టణానికి చెందిన రాపాక సూర్యకుమారికి రూ.35,569, తాళ్లాడ సుభద్రమ్మకు రూ.65,931, మండలంలోని నిహాల్‌కు చెందిన రూ.1,03,404 చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందని, ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు. కష్టకాలంలో ఆదుకున్న మంత్రి సంధ్యారాణికి,

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు నిమ్మాది తిరుపతిరావు, మండల అధ్యక్షులు ఆమదాల పరమేశు, కౌన్సిలర్ హర్షవర్ధన్, మండల నాయకులు గూడేపు యుంగధర్, నాయకులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

విజయనగరం **నివాస్ న్యూస్ ప్రతినిధి** జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. మొత్తం 16 క్రీడా అంశాల్లో శిక్షణ శిబిరాలు జిల్లాలో 50చోట్ల నడుస్తున్నాయి. నెల రోజుల పాటు జరిగే క్రీడా శిక్షణా శిబిరాలకు విద్యార్థులు అధికసంఖ్యలో హాజరవుతున్నారు. బ్యాడ్మింటన్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, హ్యాండ్‌బాల్, ఫుట్‌బాల్, కరాటే, తైక్వాండో, బాక్సింగ్, ఆర్చరీ, అథ్లెటిక్స్, హాకీ, టేబుల్ టెన్నిస్ వంటి క్రీడలకు శిక్షణ ఇస్తున్నారు. ఈనెల 1వ తేదీ నుంచి ప్రారంభమైన

శిక్షణ శిబిరాలకు రోజు రోజుకు వచ్చే విద్యార్థులు సంఖ్య పెరుగుతోంది. వందల సంఖ్యలో విద్యార్థులు హాజరవుతున్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు మెటీరియల్ కోసం రూ.7వేలు, శిక్షకుడికి రూ.2000 వేలు గౌరవ వేతనం కింద మంజూరు చేశారు. ఈ శిబిరాల ద్వారా విద్యార్థుల్లో మానసిక, శారీరక ధారుడ్యం ఎంతగానో వృద్ధి చెందుతాయి. వీటితో పాటు నాణ్యమైన క్రీడాకారులు తయారు కావడానికి ఉపయోగ పడనున్నాయి. వేసవి శిక్షణ శిబిరాలకు మంచి స్పందన వస్తుందని,విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో హాజరవు తున్నారు అని డిఎస్‌డిఓ వెంకటేశ్వరరావు తెలిపారు

# బాలీవుడ్ లో బడా నిర్మాణ సంస్థలో మాళవిక



సినిమా తమిళ నటి మాళవిక మోహనన్ ఇప్పటివరకు తెలుగు సినిమాల్లో నటించింది లేదు. కానీ తెలుగు ఆడియన్స్ ను మాళవిక సుపరిచితురాలే. తమిళ నటి మాళవిక మోహనన్ ఇప్పటివరకు తెలుగు సినిమాల్లో నటించింది లేదు. కానీ తెలుగు ఆడియన్స్ ను మాళవిక సుపరిచితురాలే. మాళవిక నటించిన ఎన్నో డబ్బింగ్ సినిమాలను తెలుగు ఆడియన్స్ ఇప్పటికే చూసేశారు. మాళవిక ఇండస్ట్రీలోకి వచ్చి ఆల్రెడీ పదేళ్లు దాటుతోంది. పదేళ్ల తర్వాత అమ్మడు ఇప్పుడు తెలుగులో సినిమా చేస్తుంది. మారుతి దర్శకత్వంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ సినిమాలో మాళవిక లీడ్ రోల్ లో నటిస్తోంది. రాజా సాబ్ తర్వాత మాళవికకు తెలుగులో మరిన్ని ఛాన్సులు క్యూ కడతాయని అందరూ అంటున్నారు. ఇదిలా ఉంటే మాళవిక గతేడాది యుద్ర అనే సినిమాతో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. సిద్దాంత్ చతుర్వేది హీరోగా రూపొందిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో ఆడియన్స్ ను మెప్పించలేకపోయింది. ఇదిలా ఉంటే మాళవిక ఇప్పుడు మరో బాలీవుడ్ సినిమాకు సైన్ చేసిందని వార్తలు వినిపిస్తున్నాయి. రొమాంటిక్ కామెడీ జానర్ లో రూపొందనున్న ఓ భారీ ప్రాజెక్టుకు మాళవిక సైన్ చేసినట్టు తెలుస్తోంది. ఓ భారీ నిర్మాణ సంస్థ ఈ సినిమాను నిర్మించనుందని టాక్ వినిపిస్తోంది.

# 'సింగిల్స్'తో హాట్ లేడీ ఇక ట్రాక్‌లోకి వచ్చేసినట్టేనా?

డబుస్మాష్ వీడియోలతో నెట్టింట పాపులర్ అయిన ఢిల్లీ భామ కేతికశర్మ. సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్‌గా మంచి క్రేజ్‌ని సొంతం చేసుకున్న కేతిక వెర్సటైల్ డైరెక్టర్ పూరి దృష్టిని ఆకర్షించి తొలి అవకాశాన్ని దక్కించుకుంది. పూరి తనయుడు ఆకాష్ పూరి హీరోగా నటించిన రొమాంటిక్ మూవీతో టాలీవుడ్‌లో హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించింది. కానీ తొలి మూవీతో హాట్ బేబీగా గుర్తింపుని తెచ్చుకుందే కానీ హిట్‌ని మాత్రం దక్కించుకోలేకపోయింది. హాటీగా పూర్తి ఎఫర్ట్ పెట్టినా కథ, కథనాలు ఆకట్టుకోలేకపోవడంతో కేతికకు తొలి అడుగులోనే పరాభవం ఎదురైంది. ఆ తరువాత నాగశౌర్యతో చేసిన లక్ష్య, వైష్ణవ్ తేజ్‌తో చేసిన రంగ రంగ వైభవంగ కూడా అదే కోలలో చేరి కేతికని తీవ్రంగా నిరాశకు గురి చేసింది. పవర్‌స్టార్‌తో కలిసి సాయిధరమ్ తేజ్ చేసినబ్రో కూడా కేతిక కెరీర్‌ని ట్రాక్‌లో పెట్టలేకపోయింది. అయితే ఇటీవల నితిన్ నటించిన రాబిన్ హుడ్ లో అదిదా సర్‌ప్రైజ్ అంటూ ఐటమ్ నంబర్‌లో హీటెక్కించింది. శేఖర్ మాస్టర్ వివాదాస్పద స్టెప్పులతో వార్తల్లో నిలిచింది. సినిమా హిట్ కాకపోయినా కేతికని మాత్రం వార్తల్లో నిలిపేలా చేసింది. అయితే కేతిక ఐటమ్ నంబర్లకే పరిమితమా? హీరోయిన్‌గా సక్సెస్‌ని దక్కించుకోలేదా? అనే కామెంట్‌లు వినిపించాయి. ఎంతగా ప్రయత్నించినా తనకు కమర్షియల్ విజయం లభించకపోవడంతో కేతిక కూడా కొంత నిరుత్సాహానికి గురైంది. అయితే తాజాగా శ్రీవిష్ణుతో కలిసి చేసిన సింగిల్ రీసెంట్‌గా విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. హీట్ సమ్మర్‌లో కూల్‌హిట్‌గా నిలిచి శ్రీవిష్ణుతో పాటు కేతికకు, లవ్ టుడే ఫేమ్ ఇవానకు మంచి విజయాన్ని అందించింది. చాలా రోజుల తరువాత కేతిక శర్మకు సింగిల్ తో సక్సెస్ లభించింది. దీంతో హాట్ లేడీగా పేరు తెచ్చుకున్న కేతిక ఇక



ట్రాక్‌లోకి వచ్చేసినట్టేనా? అనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. ఫస్ట్ డే ఫస్ట్ షో నుంచే పాజిటివ్ టాక్‌ని సొంతం చేసుకున్న సింగిల్ వసూళ్ల పరంగానూ మంచి ఫిగర్లని నమోదు చేస్తుండటంతో ఇక కేతిక కెరీర్ టర్న్ అయినట్టేనని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. ఈ మూవీ తరువాత కేతిక తమిళ డైరెక్టర్ రాజేష్ ఎం.సెల్వ డైరెక్షన్‌లో ఓ మూవీ చేస్తోంది. ఇది కూడా హిట్ అనిపించుకుంటే తెలుగులో కేతికకు ఇక తిరుగుండదన్నమాటే.

# 200 కోట్ల బడ్జెట్ తో దేవరకొండ సినిమా!

ఈ నేపథ్యంలో ఈ సినిమా కోసం మైత్రీ మూవీ మేకర్స్ 200 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు నిర్మాణ వర్గాల నుంచి తెలిసింది. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ ఓ చిత్రం నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. 'కింగ్ డమ్' రిలీజ్ అనంతరం విజయ్ ఈ సినిమానే పట్టాలెక్కిం చనున్నాడు. బ్రిటీష్ కాలం నేపథ్యంలో సాగే స్టోరీ ఇది. 1854-1878 మధ్య జరిగిన చారిత్రాత్మక సంఘట నలు ఆధారంగా రూపొందిస్తున్నారు. భారీ కాన్వాస్ పై పిరియాడిక్ చిత్రంగా రూపొందనుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. కొన్నాళ్లుగా రాహుల్ ఇదే పనిలో ఉన్నాడు. ఇప్పటికే విజయ్ ద్యాన ముద్రలో ఉన్న పోస్టర్ ను కూడా రిలీజ్ చేసారు. పోస్టర్ తోనే ఓ రేంజ్ లో హైప్ క్రియేట్ అయింది. పాన్ ఇండియా స్థాయిలో ఇప్పటి వరకూ ఎవరూ తెరకెక్కించని పాయింట్ ని తీసుకుని తెరకెక్కిస్తున్నారు? అన్నది అర్ధమైంది. బలమైన కథ, క థనాలతో రూపొందుతున్న చిత్రంగా అప్పుడే



ప్రచారం పీక్స్ కి చేరింది. మరి ఈ పాన్ ఇండియా సినిమా బడ్జెట్ ఎంత అన్నది ఇంతవరకూ ఎక్కడా బయటకు రాలేదు. కథని బట్టి బట్టి బడ్జెట్ కూడా భారీగా ఉంటుందని ఓ అంచనా తెరపైకి వస్తుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా కోసం మైత్రీ మూవీ మేకర్స్ 200 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు నిర్మాణ వర్గాల నుంచి తెలిసింది. సినిమాలో సెట్స్ కోసమే 70 కోట్లకు పైగా ఖర్చు అవుతుందిట.

నివాస్ న్యూస్ సినిమా

# బికినీ బ్యూటీ సోనాల్ పర్ఫెక్ట్ టోన్డ్ లుక్



బాలయ్య-బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించిన ఈ ముంబై బ్యూటీ కెరీర్ లో కొన్ని చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్లను అందుకుంది సోనాల్ చౌహాన్ పరిచయం అవసరం లేదు. బాలయ్య-బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించిన ఈ ముంబై బ్యూటీ కెరీర్ లో కొన్ని చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్లను అందుకుంది. అయితే సక్సెస్ ఉన్నా ఈ భామకు ఏదీ కలిసి రాలేదు. ప్రభాస్ ఆదిపురుష్ చిత్రంలో అతిథి పాత్రలో కనిపించిన ఈ బ్యూటీ బంగ్లాదేశ్ కి చెందిన ప్రముఖ పంపిణీదారుడు నిర్మిస్తున్న ఓ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీలో ఛాన్స్ కల్పించాడు. థర్డ్ పేరుతో ఈ మూవీ డాలీవుడ్ (బంగ్లాదేశ్) లో విడుదల కావాల్సి ఉంది. అయితే దానికి సంబంధించిన సరైన అప్ డేట్ లేదు. సౌత్ లో అన్ని పరిశ్రమలతో సంబంధాలు ఉన్నా, హిందీ పరిశ్రమను సోనాల్ ఎప్పటికీ వదిలిపెట్టదు. తాజాగా సోనాల్ చౌహాన్ షేర్ చేసిన ఫోటోషూట్ ఒకటి అంతర్జాలంలో సునామీ స్పీడ్ తో దూసుకుపోతోంది. సోనాల్ మతిచెడే బికినీ ఫోటోషూట్ లో టోన్డ్ లుక్ తో ఆకట్టుకుంది. తన కళ్లకు అందమైన బ్లాక్ రేబాన్ ని ధరించి మోడ్రన్ టచ్ ఇచ్చింది. బికినీపై మెస్సీ స్లిప్ ఆన్ డ్రెస్ ధరించిన చౌహాన్ రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చింది. సోనాల్ స్పెషల్ ఫోటోషూట్ వేగంగా యూత్ లోకి దూసుకెళుతోంది. వరుస ఫోటోషూట్లతో గ్యాప్ లెస్ గా సోనాల్ ప్రయత్నం చూసి, తిరిగి టాలీవుడ్ అవకాశాలు కల్పిస్తుందేమో చూడాలి.